ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. 375. ★★★ Telephone : 1343.

File Copy
Dept. of I. & P.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందారేట్లు

	ఏజంటుద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 2 : : సంచిక 183 | విజయవాడ, జనవరి 5, 1962 శుక్రవారం | 6 పేజీలు : : 7 నయా పైసలు

ప్రొసెస్ బ్లాకులు
ఆఫ్‌టోన్ లైన్ బ్లాకులు సరాలంలో చేసిఇవ్వగలము
వివరాలకు వ్రాయండి లేదా సంప్రదించండి :
ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334, విజయవాడ-2

"చరిత్రాత్మక కర్తవ్య నిర్వహణకై కాంగ్రెసును బలపరచండి"

జనరల్ ఎన్నికల సందర్భంలో ప్రజలకు వర్కింగ్ కమిటీ విజ్ఞప్తి

భారత ప్రజలు విశ్వాసంతో తనకు అప్పగించిన చరిత్రాత్మక బాధ్యతను విజయవంతంగా నిర్వర్తించడానికివీలుగా కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికలలో గతంలో వలెనే ఘనవిజయం పొందేటట్టు చూడవలసిందిగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నే డొక అధికార తీర్మానంలో ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

శ్రీకృష్ణపురి, జనవరి 4—

ఈ అధికార తీర్మానం నేటి సాయంత్రం విషయ నిర్ణయక సభలో చర్చకు వస్తుంది.

మదురై ఎ.ఐ.సి.సి. సమావేశంలో తుది నిర్ణయం తీసుకొన్న కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను ఈ తీర్మానంలో ధృవీకరించారు.

ప్రతి కాంగ్రెస్‌వాదిపైన వ్యక్తిగత జీవితంలోను, ప్రజాజీవితంలోను, ఉన్నత నైతిక విలువలను పెంపొందించుకొనవలసిన గురుతర బాధ్యత ఏర్పడిందని, ఈ విధంగా వారు ఆదర్శ పాయమైన జీవితం గడిపినప్పుడే కాంగ్రెస్ పార్టీ తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించగలదని తీర్మానంలో ఉద్ఘాటించారు.

ఎటువంటి విభేదాలకు, పోరపాటులకు లోనుకాకుండా కాంగ్రెస్‌వారు వచ్చే ఎన్నికలు ఆదర్శపాయంగా జరిగేటట్టు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను ఆమోదిస్తూ, వర్గ రహిత, సమైక్య భారతదేశాన్ని నిర్మించాలన్న లక్ష్యానికే కాంగ్రెస్‌పార్టీ ఎప్పుడూ కట్టుబడి వున్నదని తీర్మానంలో ఉద్ఘాటించారు.

ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజ స్థాపన ప్రాతిపదికపైనే ఈ లక్ష్యసాధన జరగగలదని కాంగ్రెస్‌పార్టీ అభిప్రాయపడుతున్నదని పేర్కొన్నారు.

వచ్చేటుగు సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలన, రెండు పంచవర్ష ప్రణాళికలు విజయవంతంగా అమలుజరగడంవల్ల దేశం పురోభివృద్ధి చెందినదని వర్కింగ్ కమిటీ రూపొందించిన అధికార తీర్మానంలో పేర్కొన్నారు

ఈ కాలంలో దేశపరిపాలనను సాధ్యమైనంతవరకు పంచాయతీ రాజ్‌స్థాయికి తీసుకొనిరావడానికి, దేశ ఆర్థిక వ్యవస్థను నిస్వార్థం చేయడానికి కాంగ్రెస్‌పార్టీ కృషి చేసిందని, స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత కాంగ్రెస్ సాధించిన విజయాలు సవివరంగా చూసినా పేర్కొనదగినవని ఆ తీర్మానంలో ఉద్ఘాటించారు.

ప్రజా సహకారంవల్లనే తాము ఇదంతా సాధించగలిగామని, ప్రస్తుత పరిస్థితులలో సుస్థిరమైన, పటిష్టమైన ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఒక్కటే ఏర్పరచగలదని ఆ తీర్మానంలో తెలియజేశారు.

దేశ ఆర్థిక వ్యవస్థను, దారిద్ర్యం, విరక్తాన్యత గత విషయాలుకాగల స్థాయికి జీవన ప్రమాణాన్ని అభివృద్ధిపరచడానికి కాంగ్రెస్ కృతనిశ్చయంతో వున్నదని ఆ తీర్మానంలో ప్రకటించారు.

కాంగ్రెస్‌పార్టీ లక్ష్యాలను ప్రజలకు వివరించడానికి ఈ ఎన్నికలను సదవకాశంగా వినియోగించుకొనవలసిందిగా కాంగ్రెస్‌వాదులకు విజ్ఞప్తి చేశారు.

ఎన్నికలలో గెలుపొందడం ప్రధాన విషయమైనప్పటికీ, ఎన్నికలలో పార్టీ లక్ష్యాలకు హానికలిగే పక్షంలో విజయం లభించినా దానివల్ల ఎక్కువ ప్రయోజనం వుండదని ఆ తీర్మానం హెచ్చరించింది.

కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వం

కాంగ్రెస్‌పార్టీలో ప్రాథమిక సభ్యులుగా జేరడానికి గడువును ఏప్రియల్ 30 వ తేదీ వరకు పొడిగించడానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడు నిర్ణయించింది.

1961 వ సంవత్సరంలోను, వచ్చే ఏప్రియల్ 30 వ తేదీ లోపున ప్రాథమిక సభ్యులుగా చేరినవారు ఈ సంవత్సరం పార్టీ వ్యవస్థ ఎన్నికలలో పోటీ చేయవచ్చు

గోవాలో కాంగ్రెస్ శాఖ ఏర్పాటు

గోవాలో భారతజాతీయ కాంగ్రెస్ శాఖను ఏర్పాటుచేసే నిమిత్తం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డికి అధికార మివ్వడానికి వర్కింగ్ కమిటీ నేడు నిర్ణయించింది.

గోవా కాంగ్రెసు నాయకులు శ్రీమతి లారా డిసౌజా, ప్రొఫెసర్ రాడ్రిగూయిస్‌లు నేడు శ్రీ సంజీవరెడ్డిని కలుసుకున్నారు.

వార్షిక సమావేశంలో గోవా, అంతర్జాతీయ పరిస్థితులపైన ప్రవేశపెట్టే ముసాయిదా తీర్మానాలపైన తుది నిర్ణయం తీసుకొనడానికి వర్కింగ్ కమిటీ నేటిరాత్రి ఏడు గంటలకు తిరిగి సమావేశం అవుతుంది.

కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రణాళికను ఆమోదించే తీర్మానాన్ని, ఆనధికార తీర్మానాలను చర్చించడానికి విషయ నిర్ణయక సంఘం నేటి సాయంత్రం సమావేశం కానున్నది.

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశం

శ్రీకృష్ణపురి, జనవరి 4—అఖిలభారత కాంగ్రెస్ కమిటీ, 67 వ మహాసభ విషయ నిర్ణయసభగా రూపొందడానికి ముందుగా అధికార విషయాలను పరిశీలించడానికి నేటి మధ్యాహ్నం 3 గంటలకు ఇక్కడ సమావేశమైంది.

ప్రస్తుత సంవత్సరం ప్రధాన కార్యదర్శి నివేదికను శ్రీ సాదిక్ అలీ సమర్పించారు.

కలకత్తా టెస్టులో ఇండియాకు విజయం

కలకత్తా, జనవరి 4—

ఇండియాకు యం. సి. సి. కి మధ్య ఇక్కడ జరిగిన నాలుగవ క్రికెట్ టెస్టు పోటీలో భారత జట్టు విజయం సాధించింది.

రెండవ ఇన్నింగ్స్‌లో 233 పరుగులకు యం. సి. సి. క్రీడాకారులంతా ఔట్ అయ్యారు. ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్ 212. ఇండియా మొదటి ఇన్నింగ్స్ : 369, రెండవ ఇన్నింగ్స్ 252. ఇండియా మొత్తం 187 పరుగులు తేడాతో గెలుపొందింది.

యం. సి. సి. రెండవ ఇన్నింగ్స్ స్కోర్ వివరాలు: రిచర్డ్‌సన్-42, రస్సెల్-9, బారింగ్‌టన్-3, డెక్స్‌టర్-62, బార్బర్-6, పారఫిట్-46, నైట్-39 (నాట్ అవుట్), అలెన్-7, మిల్‌మన్-4, లాక్-1, స్మిత్-2 ఎక్‌స్ట్రాలు-12.

"పాకిస్తాన్, చైనాల దురాక్రమణకు స్వస్తి చెప్పడానికి దీక్ష"

శ్రీకృష్ణపురిలో కాంగ్రెసు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తూ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ఉద్బోధ

గోవా విమోచన గత పధ్నాలుగు సంవత్సరాలలో మహత్తరమైన సంఘటన అని వివరణ

శ్రీకృష్ణపురి, జనవరి 4—

గోవానుంచి పోర్చుగీసు దురాక్రమణకు స్వస్తిచెప్పిన విధంగానే అక్రమంగా ఆక్రమించుకొన్న భారత భూభాగంనుంచి చైనా, పాకిస్తాన్‌లను గెంటివేస్తామని కాంగ్రెసువాదులు శపథం చెయ్యాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు మహాసభకోసం నిర్మించిన పందిరికి ఎదురుగా కాంగ్రెసు పతాకాన్ని ప్రతిష్ఠిస్తూ శ్రీ సంజీవరెడ్డి పైవిధంగా చెప్పారు.

తన చేతనే వేదికపైన నిలబడిన ప్రధాని నెహ్రూవైపు తిరిగి, "ఈ దురాక్రమణదారులను గెంటివేయడానికి ప్రభుత్వం తీసుకొనే ప్రతి చర్యను మనలో ప్రతివ్యక్తి బలపరుస్తారని ప్రధాని నెహ్రూకు, ప్రభుత్వానికి మేము ఈ పతాకంక్రింద హామీ నిద్దాము" అని శ్రీ సంజీవరెడ్డి ఉద్బోధించారు.

"గత పధ్నాలుగు సంవత్సరాలలో గోవా విముక్తి అంతటి సంతోషకరమైన విషయం మరొకటిలేదు. అంగోలా మొదలైన ఇతర వలస ప్రాంతాల విమోచనకు ఇది సహాయపడుతుంది" అని శ్రీ రెడ్డి వివరించారు.

వచ్చేమ ఇరియన్ రెండుమూడు నెలలలో ఇండొనీసియాకు స్వాధీనమౌతుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

"గోవా విమోచనవల్ల ఐక్యరాజ్యసమితి బలపడుతుందేకాని నాశనం కాదు. డాక్టర్ సాలజార్ చెబుతున్నట్టు పోర్చుగల్ కనుక సమితి నుంచి వైదొలగితే అది దుర్బలం కావడానికి బదులు మరింత బలపడుతుంది. అంతేకాక సమితినుంచి వైదొలగితే పోర్చుగల్ ఏకాకి అయిపోతుంది." అని ఆయన ఎక్కాణించారు.

కాశ్మీర్ సమస్యను ప్రస్తావించి "చిరకాలంగా ఈ సమస్యపై ఐక్యరాజ్యసమితిలో చర్చలు జరిగాయి. కాని ఈ విషయంలో ఇండియాకు సమితివల్ల ఎట్టి ప్రయోజనం తలగలేదు. యుద్ధవిరమణను ఇండియా అంగీకరించిందంటే అదే శాశ్వత పరిష్కారంగా భావించలేదు. మన ఆక్రమిత కాశ్మీర్‌ను విముక్తం చెయ్యాలి. దీనివిముక్తిచేయడానికి ప్రభుత్వం తీసుకొనే ప్రతి చర్యను దేశ ప్రజలంతా బలపరుస్తారు. త్వరలో ప్రభుత్వం ఆ ప్రాంతాన్ని విముక్తం చేస్తుందని ఆశించుదాము" అని శ్రీ రెడ్డి చెప్పారు.

ఆక్రమంగా ఆక్రమించిన భారత భూభాగంనుంచి చైనాను గెంటివేయడానికి ఇండియా కృతనిశ్చయమై వున్నదని ఉభయదేశాల శ్రేయస్సు దృష్ట్యా, ఆసియా శ్రేయస్సు దృష్ట్యా చైనా శాంతి పూర్వకంగా వైదొలగుతుందని తాను ఆశిస్తున్నానని, ఆ విధంగా ఇరుదేశాలు స్నేహంతో వుండడానికి అవకాశ మున్నదని ఆయన తెలిపారు.

"ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలలో గోవా విమోచన మహత్తరమైనది; వలస వాదానికి నూకలు చెల్లాయి. అది ప్రపంచంలో ఎక్కడా చెల్లవలదు. ఐక్యరాజ్యసమితి, విజ్ఞులు వలస వాదాన్ని ఖండించారు. దురదృష్టవశాత్తు పోర్చుగల్ కాలగతిని గమనించలేకపోయింది. తత్ఫలితంగా ఇండియా బలప్రయోగంద్వారా వలస పరిపాలనకు స్వస్తి చెప్పవలసి వచ్చింది" అని శ్రీ రెడ్డి వివరించారు.

"గోవా ఇండియాలో విలీనం కావడానికి మనమందరము వంతోషపడుతున్నాము. ఇప్పుడు గోవాలో కూడా జాతీయ పతాకం ఎగురుతున్నది" అని ఆయన చెప్పారు.

ఇండియా దురాక్రమణ జరిపినదన్న వాదాన్ని ప్రస్తావించి "నా కాలు ప్రేలిపై ఒకడు కాలు పెడితే వాడిని అవతలకు త్రోసి పారవేయడానికి నాకు ఎలా హక్కు వున్నదో అలాగే భారత భూభాగాన్ని ఆక్రమించుకొని కూర్చున్న పోర్చుగల్‌ను తరిమివేయడానికి ఇండియాకు హక్కు వున్నది" అని శ్రీ రెడ్డి స్పష్టీకరించారు.

గోవా ఇండియాలో అంతర్భాగం కావడానికి పోర్చుగల్ ఎంత మాత్రం అంగీకరించదని డాక్టర్ సాలజార్ పోర్చుగీసు నేషనల్ అసెంబ్లీలో చేసిన ప్రసంగాన్ని ప్రస్తావించి, "గోవా ఇండియాలో కలిసిపోయింది. సాలజార్ అంగీకరించినా, అంగీకరించకపోయినా ఇప్పుడు గోవా ఇండియాలో అంతర్భాగమై పోయింది."

ఐక్యరాజ్యసమితినుంచి తాను వైదొలగుతానని పోర్చుగల్ చేసిన ప్రకటనను ప్రస్తావించి, "పోర్చుగల్ వైదొలగడంవల్ల సమితి దుర్బలంకాదు. అంతేకాదు కొత్త ఆఫ్రికా, ఆసియా దేశాలు సమితిలో ప్రవేశించడం ద్వారా అది మరింత బలపడుతుంది. ఏదోకొన్ని సామ్రాజ్యవాద, వలసవాద దేశాలు సమితినుంచి వైదొలగడంవల్ల అది ఎంత మాత్రం దుర్బలంకాదు" అని శ్రీ రెడ్డి హెచ్చరించారు.

"పోర్చుగల్ అలా సమితినుంచి వైదొలగడనే ఆశిద్దాము ఒకవేళ వైదొలగితే

(మిగతా 2 వ పేజీలో)

నెహ్రూకు విభ్రాంతి కలిగించిన ఫొటోగ్రాఫర్లు

శ్రీకృష్ణపురి, జనవరి 4—అనేక మంది ఫొటోగ్రాఫర్లు నేడు తన కుడి కాలు బూటును ఫొటోలు తీయడం మొదలు పెట్టగా ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఆశ్చర్యచకితులయ్యారు.

"నా కాలుపైన ఏమి వుందని" ఆయన విలేకరులను ప్రశ్నించారు.

బూటుకి బొటనవ్రేలు దగ్గిర రంధ్రం వున్నదని ఫొటోగ్రాఫర్లు జవాబు చెప్పగా ఆయన విరగబడి నవ్వారు.

గోవాలో కాంగ్రెసుశాఖ ఏర్పాటుకు నిర్ణయం

నేడే చూడండి!

విజయవాడ	....	దుర్గాకళామందిరం
విశాఖపట్నం	....	శ్రీలక్ష్మి
రాజమండ్రి	....	అశోక్‌మహల్
ఏలూరు	....	వెంకటామా
గుంటూరు	....	నాజ్
కాకినాడ	....	కాకా
నెల్లూరు	....	శేషమహల్

6-1-62 నుండి
మచిలీపట్నం : బృందావన్ టాకీస్;
భీమవరం: శ్రీ సత్యనారాయణటాకీస్



వెండితెర నవల వెల : 0-75 న.పై. ప్రతులకు : విశాలాంధ్ర ప్రచురణాలయం విజయవాడ - 2.

1962 జనవరి 5 శుక్రవారం
శ్రీ ప్లవనామ సంవత్సర
మార్గశిర బహుళ చతుర్దశి
చతుర్దశి : రా॥ 8-37
మూల : తె॥ 3-02
వర్జ్యం : సా॥ 12-05 నుంచి 1-35;
రా॥ 1-34 నుంచి 3-02 వరకు
* * *
1962 జనవరి 6 శుక్రవారం
శ్రీ ప్లవనామ సంవత్సర
మార్గశిర బహుళ అమావాస్య
అమావాస్య : రా॥ 5-5
పూర్వాషాఢ : రా॥ 1-6
వర్జ్యం : సా॥ 11-53 నుంచి 1-19 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

"విస్పన్నచెప్పిందే.."

ఇండియాలో సోషలిజం ఒక నాటకమట, ఒక బూటకమట. విజయైన సోషలిజాన్ని అనుసరించి కమ్యూనిస్టు రాజ్యాలు సాధిస్తున్న ఘన విజయాలు ప్రపంచ ప్రజల దృష్టిని విశేషంగా ఆకర్షిస్తున్నందున తమ పౌరులను వంచించడానికి భారతదేశంలోని పాలకవర్గం సోషలిజం మంత్రాన్ని జపిస్తున్నదట—ఈ ధోరణిలో ఇద్దరు సోవియెట్ ఆర్థిక శాస్త్రజ్ఞులు ఒక వ్యాసాన్ని వ్రాశారు. సోవియెట్ వైజ్ఞానిక శాస్త్రాల పరిషత్తు పక్షాన వెలువడుతున్న ఒక పత్రికలో ఈ వ్యాసం ప్రచురించబడింది.

సోవియెట్ ప్రభుత్వం అభిప్రాయాలను ఈ వ్యాసం ఎంతవరకు వ్యక్తం చేస్తున్నదో తెలియదు సోవియెట్ రాజకీయ వ్యవస్థ స్వరూపం దృష్ట్యా ఆ దేశ ప్రభుత్వాధినేతల అభిప్రాయాలకు భిన్నంగా ఎవరైనా ఇట్టి వ్యాసాన్ని వ్రాసి పుంటారని అనుకొనడానికి వీలులేదు అయినప్పుడు. వివిధ రంగాలలో మనదేశం సాధిస్తున్న పురోగతిని గురించి బ్రిజ్నెవ్, క్రుశ్చెవ్‌లతో సహా సోవియెట్ ప్రభుత్వాధినేతలు చేస్తున్న ప్రశంసలు చిత్తశుద్ధితో కూడినవి కావని తీర్మానించుకొనవలసి రాదా? ఇది నిరాధారమైన అనుమానమని నిరూపించగోరితే, ఈ సోవియెట్ రచయితలిద్దరు వెల్లడించిన అభిప్రాయాలతో తాము ఎంతమాత్రం ఏకీభవించడం లేదని సోవియెట్ ప్రభుత్వ నాయకులు ప్రకటించవక్కర లేదా?

ఈ సోవియెట్ రచయితలు ఆరోపించినట్టు, భారతదేశం కొనసాగిస్తున్న అభివృద్ధి ప్రణాళికల సత్ఫలితాలు ప్రజాసామాన్యానికి పూర్తిగా ఇప్పటికి దక్కి వుండకపోవచ్చు. కాని, అంతమాత్రం చేతనే నేటి భారత పరిపాలక వర్గం ఉద్దేశాలనే శంకించడం తగునా? వారు "సోషలిజం" పేరుతో నాటక మాడుతున్నారని, బూటకం చేస్తున్నారని నిందించడం భావ్యమా?

మార్క్స్ శంఖంతో పోసిందే సోషలిజం తీర్థం కాదు; సోవియెట్ యూనియన్‌లో కావవచ్చేదే సోషలిస్టు స్వర్గం కాదు. మార్క్స్‌కు ముందే సోషలిస్టు సిద్ధాంతం పుట్టింది; సోవియెట్ రష్యా మాత్రమే కాక, ఇతర దేశాలు పెక్కింటిలో కూడా ఆ సిద్ధాంతాన్ని కార్యరూపంలో పెట్టడానికి కృషి జరిగింది; జరుగుతున్నది. అందువల్ల సోషలిజం పీఠానికి తామే అధిపతులమని సోవియెట్ నాయకులు అనుకోనక్కరలేదు.

ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని కూర్చడానికి ప్రయత్నించే ఏ సదుద్యమమైనా సోషలిజమే; రాజకీయ స్వాతంత్ర్యం ఎంత ముఖ్యమైనా, అది మాత్రమే చాలదు; ఆర్థిక, సాంఘిక రంగాలలో న్యాయం ఇంతగానే ముఖ్యమైంది. ఈ సూత్రాన్ని గుర్తించే ప్రతి వ్యక్తి విజ్ఞానికి ఒక సోషలిస్టు.

సోషలిస్టు దేశాలమని చెప్పుకొనకపోయినా, ఈనాడు ఆర్థిక, సాంఘిక న్యాయాన్ని కొంతవరకైనా అమలుపరచని దేశమే లేదు. సోషలిజం తరతమ విభేదాలతో ప్రస్తుతం సర్వ జనామోదాన్ని పొందిన సిద్ధాంతమైనదని ప్రధాని నెహ్రూ చేస్తుందే ప్రకటనలకు మూల మిదే

"విస్పన్న చెప్పిందే వేదం" కావట్టు, మార్క్స్ చెప్పిందే సోషలిజం కాదనడానికి మార్క్సిజాన్నే తాము అనుసరిస్తున్నట్టుగా చెప్పుకొంటున్న కమ్యూనిస్టు ప్రపంచంలో అగ్రదేశాలైన రష్యా, చైనాల మధ్యనే ఇటీవల చెలరేగిన వాద ప్రతివాదాలే నిదర్శనం.

ఏమైనా సాంఘిక, ఆర్థిక న్యాయానికి ప్రాధాన్యమిస్తున్న కమ్యూనిస్టు దేశాలలో రాజకీయ స్వాతంత్ర్యం నున్నకు నున్న: హళ్ళికి హళ్ళి. ఇంతగా రాజకీయ స్వాతంత్ర్యానికి స్వస్తిచెప్పే వ్యవస్థ విజ్ఞానికి సోషలిస్టు వ్యవస్థ కాగలదా? ఇది వాదంకోసం చేస్తున్న సవాలు కాదు; సోషలిజం పట్ల పరిపూర్ణ విశ్వాసమున్న వారికి న్యాయంగానే—సహజంగానే—కోపగల ధర్మ సందేహ మిది.

ఈ సిద్ధాంత విషయాలను విడిచిపెట్టినా, భారత ప్రభుత్వ నాయకులు కపటంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణ దుస్సహమైనట్టిది. నానాటికి పెంపొందుతున్న ఇండో-సోవియెట్ మైత్రికే విఘాతం కలిగించగల పాటిది ఈ నిందారోపణ!

సమితిలో కాశ్మీర్‌పై చర్చకు యత్నం

సామ్రాజ్యవాదుల పన్నాగమని కాశ్మీర్ సంఘం వివరణ

న్యూఢిల్లీ, జనవరి 4— పాకిస్తాన్ ఐక్యరాజ్య సమితిలో కాశ్మీర్ సమస్యను చర్చకు తేవడం, సమితిలో ఇండియాపై దెబ్బ తీయడానికి సామ్రాజ్యవాదులు, వారి అనుకూలురు చేస్తున్న వన్నాగం అని కాశ్మీర్ అఖిల పక్ష సంఘం నిన్న నొక తీర్మానంలో అభివర్ణించింది.

గోవా, డయ్యూ, డామన్‌ల స్వాతంత్ర్య సిద్ధి అనంతరం సామ్రాజ్యవాదులు, వారి అనుకూలురు సమితిలో ఇండియాపై దెబ్బ తీయడానికి కుట్ర పన్నుతున్నారని ఈ తీర్మానం తెలియచేసింది.

కాశ్మీర్ అఖిల పక్ష సంఘం, పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సరఫరాను వ్యతిరేకించడానికై ఏర్పాటయింది. ఐక్యరాజ్యసమితికి ఒక మెమొరాండం పంపడానికి, సామ్రాజ్యవాదులు బలపరుస్తున్న పాకిస్తాన్ ప్రభుత్వ అపాయకర విధానాలను గురించి హెచ్చరిస్తూ ముఖ్యంగా ఆఫ్రో-ఆసియా దేశాలకు మిగిలిన అన్ని ప్రభుత్వాలకు ఒక విజ్ఞప్తిని పంపడానికి ఈ సంఘం నిర్ణయించింది.

శాంతిస్థాపనకు కృషిచేసే అన్ని అంతర్జాతీయ సంస్థలకు, వివిధ దేశాలలోని వ్యక్తులకు ఈ విజ్ఞాపన పంపబడగలదని ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

గోవా సమస్యపై ఇండియాను బలపరచిన ప్రభుత్వాలు, ప్రజలు, పాకిస్తాన్ ప్రయత్నాన్ని అణచివేయడానికి తోడ్పడగలరని ఈ సంఘం తమ ఆశాభావం వెలిబుచ్చింది.

ఈ తీర్మానం శ్రీమతి అరుణ అసఫ్‌అలీ విలేకరులకు అందజేస్తూ, పాట్నా కాంగ్రెస్ మహాసభకు ఈ తీర్మానం కాపీ సమర్పించడం జరుగుతుందని తెలియజేశారు.

పిచ్చికుదిరింది, తలకు రోకలి...

లిస్బన్‌లో "పోర్చుగీస్ ఇండియా ప్రభుత్వాన్ని" సంస్థాపించడానికి సాలజార్‌చే బిల్లు ప్రతిపాదన

లిస్బన్, జనవరి 4—

లిస్బన్‌లో "పోర్చుగీసు ఇండియా తాత్కాలిక ప్రభుత్వం" ఏర్పాటుకు వుద్దేశించిన బిల్లును పోర్చుగీసు ప్రభుత్వం ఒన్న నేషనల్ అసెంబ్లీకి సమర్పించింది.

ఈ ప్రాంతం ఇండియా ఆక్రమణలో విలేకరులకు తెలియజేస్తూ, గోవాలో ప్రజాస్వామ్య పరిపాలనకై తాము పాటుపడడానికి నిశ్చయించినట్టుకూడా చెప్పారు.

తాత్కాలిక ప్రభుత్వంలో ఒక గవర్నర్, సంహామండలి, లెజిస్లేటివ్ కౌన్సిల్ వుంటాయి.

పోర్చుగల్ వలస మంత్రిత్వశాఖ రూపొందించిన ఈ బిల్లును నేషనల్ అసెంబ్లీకి ప్రధాని సాలజార్ సమర్పించారు.

"ఇండియాలోని పోర్చుగీసు రాష్ట్రం విదేశీ సైనికుల ఆక్రమణలో వున్నంతకాలం దాని ప్రభుత్వ ప్రధాన కార్యాలయం లిస్బన్‌లోనే ఏర్పాటు కాగలదని ఆ బిల్లులో పేర్కొన్నారు.

బ్రిటిష్ ప్రతినిధిచే సాలజార్ ఆరోపణల ఖండన

లండన్, జనవరి 4—కొన్ని విమానాశ్రయాలను వినియోగించుకొనడానికి పోర్చుగల్ చేసిన విజ్ఞప్తిని నిరాకరించడానికి బ్రిటన్ ఎనిమిదిరోజులు తీసుకొందని డాక్టర్ సాలజార్ చేసిన ఆరోపణను బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ ఖండించారు.

కొన్ని ప్రభుత్వాలతో సంప్రదించనిదే బ్రిటన్ నిర్ణయం తీసుకొనడానికి వీలులేని విమానాశ్రయాలను గురించి మొట్టమొదట పోర్చుగల్ కోరిందని ఆయన అన్నారు.

సాలజార్ ఆరోపణ అపోహలు కలిగించేదిగా వుందని ఆయన అన్నారు.

సైగాన్‌పత్రిక హెచ్చరిక

సైగాన్, జనవరి 4— గోవాపై ఇండియా చర్య హాలెండ్, తదితర వలవాదేశాలకు గుణపాఠం కాగలదని, అవి తమ విధానాలను మార్చుకోవాలని సైగాన్ వార్తాపత్రిక "డాక్ వియత్" నిన్న హెచ్చరించింది.

గోవా విషయంలో పోర్చుగల్‌కు పట్టిన గతిని తప్పించుకోవాలంటే దచ్చివారు తమ విధానాలను వెంటనే మార్చుకోవాలని ఆ పత్రిక పేర్కొంది.

సైగాన్ రాజకీయ పత్రిక "సైగాన్ మాయ్" కూడా ఇదేవిధంగా వ్యాఖ్యానించింది.

బ్రిటిష్ లేబర్‌పార్టీ ప్రతినిధి విమర్శ

లండన్, జనవరి 4—బ్రిటిష్ లేబర్ పార్టీ విదేశ వ్యవహారాల ప్రతినిధి హెర్బర్ట్ విల్సన్ నిన్న ఇండియా జర్నలిస్టులనుద్దేశించి గౌరవార్థం చేసిన విందులో మాట్లాడుతూ, గోవా ఇండియా అంతర్భాగమేనని తమ పార్టీ భావిస్తునే వున్నదని అన్నారు.

గోవానుంచి పోర్చుగల్ వైదొలిగేటట్టు చేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఎటువంటి యత్నం చేయలేదని విమర్శించారు.

గోవా, అంగోలావంటి వలస సమస్యలను శాంతియుతంగా పరిష్కరించడానికి అనువుగా సమితి ప్రణాళికను నవరించాలని ఆయన అన్నారు.

ఇట్టి సమస్యలు వలసరాజ్యాల అంతరంగిక వ్యవహారాలుగా పరిగణించబడుతున్నందున ప్రస్తుతం వాటిని సమితిలో పరిష్కరించడం సాధ్యం కావడంలేదని ఆయన అన్నారు.

అయిదుగురుపోర్చుగీసు సైనికాధికారుల బర్తరఫ్

లిస్బన్, జనవరి 4— గత సోమవారం తిరుగుబాటులో పాల్గొన్న అయిదుగురు పోర్చుగీసు సైనికాధికారులను బర్తరఫ్ చేసినట్టు నిన్న ఉదయం సైనిక మంత్రిత్వశాఖ విడుదలచేసిన ప్రకటనలో తెలియజేశారు.

కమ్యూనిస్టు పార్టీ ప్రోత్సాహంతో ఈ తిరుగుబాటు జరిగినట్టు దర్యాప్తులవల్ల బయటపడిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గోవా నేషనల్ కాంగ్రెసు నిర్ణయాలు

కార్యదర్శి శ్రీ మాధవ్‌వీర్ ప్రకటన

పంజిం, జనవరి 3 — గోవా నేషనల్ కాంగ్రెసు నాయకులు తమ సంస్థకు ఇండియాలో వలిచేస్తున్న రాజకీయ పక్షాలతోను ఆర్గనైజేషనల్ సంబంధాలు వుండరాదని నిర్ణయించారు.

అదేవిధంగా గోవా నేషనల్ కాంగ్రెసు కార్యకలాపాలు గోవా ప్రాంతానికి మాత్రమే పరిమితం చేయాలని కూడా వారు నిశ్చయించారు.

ఈ నాయకులు కిందటి వారాంతంలో ఇక్కడ సమావేశమైనప్పుడు గోవాకు ప్రత్యేక పరిపాలన వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న ఇండియా ప్రభుత్వ విధానాన్ని కూడా బలపరచారు.

గోవా నేషనల్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మాధవ్ వీర్ ఈ సమాచారాన్ని పత్రికా విలేకరులకు తెలియజేస్తూ, గోవాలో ప్రజాస్వామ్య పరిపాలనకై తాము పాటుపడడానికి నిశ్చయించినట్టుకూడా చెప్పారు.

గోవా ప్రత్యేక సమస్యలను పరిశీలించే విధిత్రం ఆ సమావేశంలోనే ఒక అడ్‌హాక్ కమిటీని నియమించారని, వీలైనంత త్వరలో నేషనల్ కాంగ్రెసు వార్షిక మహాసభ జరపడానికి వీరు సన్నాహాలు చేస్తారని శ్రీ వీర్ చెప్పారు.

ఈ అడ్‌హాక్ కమిటీలో డాక్టర్ పుండలిక్ గైతోండే, డాక్టర్ రామ్‌హెగ్డె డాక్టర్ జె మిర్డిన్స్, శ్రీ గోపాల్ కావత్, శ్రీ పి ముల్‌గోంకర్, డాక్టర్ మేయేనర్, శ్రీ శంకర్ దేశాయ్, శ్రీ వి. ఆల్‌మెయిడా, శ్రీ పీటర్ అల్వారెజ్ ప్రభృతులు వున్నారు. శ్రీ ఆంథోనీ డిసౌజ్, శ్రీ వీర్ లు కార్యదర్శులుగా వుంటారు.

"గోమాంతక్ నేవాదళ్"అనే పేరుతో ఒక వలంటీర్ల సంఘాన్ని కూడా ఏర్పాటు చేయడానికి నిశ్చయించారని, పోర్చుగీసువారి విధ్వంసకాండ పరితంగా నిరాశ్రయులైన ప్రజలకు ఉద్దేశించిన సహాయ కార్యక్రమాలను ఈ సంస్థ నిర్వహిస్తుందని శ్రీ వీర్ తెలియజేశారు.

గోవా విముక్తికి ఇండియా చర్య

సముచితమేనని ప్రెసిడెంట్ సుకర్ణో ఉద్ఘాటన

జకర్తా, జనవరి 3—ఇండోనీసియా ప్రెసిడెంట్ సుకర్ణో గతరాత్రి ఇక్కడొక సభలో ప్రసంగిస్తూ, గోవా దయ్యూ, డామన్‌ల విముక్తికి ఇండియా తీసుకున్న చర్యను మరింత ధృఢంగా సమర్థించారు.

బానివగా బ్రతకడం మహాపాపమని మహాత్మాగాంధీ చెప్పినందువల్ల గోవా విముక్తికి భారతప్రభుత్వం తీసుకున్న చర్య నమ్మకద్రోహం కాజాలదని, ఆ విధంగానే ఇండోనీసియాకూడా పశ్చిమ ఇరియన్ విషయంలో నమ్మకద్రోహం చేయదని ఆయన అన్నారు.

ఇండియాలో నాయకత్వం

మార్పు అవసరమని శ్రీ అశోకమెహతా వాదం

రాయపూరు, జనవరి 3—ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోకమెహతా దేశ సర్వతోముఖాభివృద్ధి సాధనకై ఇండియాలో నాయకత్వంలో మార్పు అవసరమన్నారు.

శ్రీ మెహతా నిన్న రాత్రి ఇక్కడ ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ, ప్రస్తుత నాయకత్వం ఇరవై అయిదేళ్ళ నాటిదని, అందుచేత దేశ ప్రస్తుతావసరాలను అది తీర్చలేదని చెప్పారు.

మహాత్మా గాంధి మహోద్యుతశక్తి సంపన్నుడని, అట్టి శక్తిని ప్రస్తుత నాయకులు కోల్పోయారని, దేశ సమైక్యాన్ని కాపాడడానికి అట్టి శక్తి అవసరమని శ్రీ మెహతా తెలిపారు.

విజయవాడలో స్త్రీల కళాశాల

పది ఎకరాలు సేకరించి క్రిస్టియన్ సంస్థకు అప్పగించినట్టు శ్రీ జి. ఎస్. రాజు ప్రకటన

జనవరి 15 వ తేదీన ఆంధ్ర యూనివర్శిటీ కమిషన్ స్థల పరిశీలనకు రానున్నట్టు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జనవరి 4—

స్త్రీల కళాశాల కమిటీ పది ఎకరాల భూమిని సేకరించి కాలేజి స్థాపించనున్న క్రిస్టియన్ సంస్థకు నేడు అప్పగించినట్టు కన్వీనర్ శ్రీ జి ఎస్. రాజు ప్రకటించారు. విజయవాడ మునిసిపాలిటీ వరొక పది ఎకరాలను అదే సంస్థకు విరాళంగా ఇచ్చింది.

మేరీ ఫ్రాన్సిషియన్ సిస్టర్స్ సంస్థల సంఘానికి కాలేజి కమిటీ అప్పగించిన భూమి విలువ లక్ష యాభై వేల రూపాయలు. ఈ కమిటీకి అధ్యక్షులు శ్రీ కె ఎల్. ఎన్. ప్రసాద్.

ఆంధ్ర యూనివర్శిటీ నుంచి అనుమతి రాగానే వైక్రిస్టియన్ సంస్థ పాలిటెక్నిక్ కాలేజికి సమీపంలో స్త్రీల కాలేజి కమిటీ, మునిసిపాలిటీ ఇచ్చిన 20 ఎకరాల స్థలంలో భవన నిర్మాణం ప్రారంభిస్తుంది.

1962 జూన్ నెలనుంచి ఈ కళాశాలలో ప్రీయూనివర్శిటీ, మొదటి సంవత్సరం బి ఎ తరగతులను ప్రారంభిస్తారు.

జనవరి 15 వ తేదీన ఆంధ్ర యూనివర్శిటీ కమిషన్ శ్రీల కళాశాల స్థల పరిశీలనకై రానున్నట్టు తెలియవచ్చింది.

ఇండోనీసియా రాష్ట్రంగా పశ్చిమ ఇరియన్ — సుకర్ణో ప్రకటన

జకర్తా, జనవరి 3—

దచ్చివారి అధీనంలోవున్న పశ్చిమ ఇరియన్‌ను "ఇరియన్ బరత్" అనే పేరుతో ఇండోనీసియన్ రాష్ట్రంగా ప్రకటిస్తూ ప్రెసిడెంట్ సుకర్ణో నేడు ఉత్తరువు చేశారు.

పశ్చిమ ఇరియన్ ప్రాంతం ఇండోనీసియాలో త్వరలోనే విలీనం అవుతుందని, కావున ఈ చర్య తీసికొనడం అవసరమైందని ఈ ఉత్తరువు స్పష్టంచేసింది.

పశ్చిమ ఇరియన్ రాజధానికి "ఎకోటబరమ్" (కొత్త నగరం)అని నామకరణం చేస్తారు. ప్రస్తుతం రాజధాని పేరు హోల్లాండ్‌మా.

ఈ ప్రాంతం ప్రస్తుతం దచ్చివారి అధీనంలో వున్నప్పటికి, గవర్నర్‌ను, పార్లమెంట్ సభ్యులను కూడా నియమించి, వారి అధికారాలను నిర్ణయిస్తూ ప్రెసిడెంట్ ఉత్తరువు చేస్తారని ఈ ప్రకటన తెల్పుతున్నది.

తూర్పు ఇండోనీసియాకు సుకర్ణో పయనం

ప్రెసిడెంట్ సుకర్ణో రేపు తూర్పుఇండోనీసియాలోని దక్షిణ సెలెబెస్ రాజధాని నగరమైన మెకాసరకు విమానంలో వెడుతున్నారు.

ఆయనవెంట సోవియెట్ రోదసీ యాత్రికుడు టిటోవ్, 11 మంది మంత్రులు, 10 మంది దౌత్య ప్రతినిధులు సమేతంగా మొత్తం 63 మంది సభ్యులువున్నారు.

ప్రెసిడెంట్ సుకర్ణో మెకాసరలో, దాని పరిసర ప్రాంతంలో నాలుగు రోజులు వుంటారు.

ఆస్ట్రేలియాపై జకర్తా వార్తాపత్రికల విమర్శ

పశ్చిమ ఇరియన్ సంక్షోభంలో జోక్యం కలిగించుకొన్నందుకు ఆస్ట్రేలియాపై జకర్తా వార్తా పత్రికలు నేడు దాడి జరిపాయి.

పశ్చిమ ఇరియన్‌పై దాడిచేస్తే దానిని ఆస్ట్రేలియావల్ల "విశ్వావహుతుకా" చర్యగా పరిగణిస్తామని తెలియజేస్తూ ఆస్ట్రేలియా ప్రభుత్వం ఇటీవల ఇండోనీసియాకు ఒక లేఖ వ్రాసింది.

పశ్చిమ ఇరియన్ విమోచన సాధనకై దర్యతీసికొననున్న సేనల తనిఖీ సమావేశానికి ప్రెసిడెంట్ సుకర్ణో నేడు అధ్యక్షత వహించారు.

డాక్టర్ సుబాంద్రియో వివరణ

ఇండోనీసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో నేడు మాట్లాడుతూ, పశ్చిమ ఇరియన్‌పై దచ్చి ప్రభుత్వం చేసిన ప్రకటనఆట్టి ఇండోనీసియన్-డచ్ వివాదం పరిష్కారానికి అది ప్రాతిపదిక కాజాలదని చెప్పారు.

దచ్చి ప్రధాని ప్రొఫెసర్ డిర్క్సే చేసిన ప్రకటన కేవలం లాంఛనప్రాయమైనదని డాక్టర్ సుబాంద్రియో అన్నారు.

శ్రీ గోపాలరెడ్డి ఆరోగ్యం

నెల్లూరు, జనవరి 4 — కేంద్రమంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఉదరసంబంధమైన వ్యాధికి ఇక్కడ చికిత్స పొందుతున్నారు.

కడుపునొప్పి కొంత తగ్గినదని నేడు తెలియవచ్చింది.

గవర్నర్ దంపతులు తిరుపతి వెడుతూ ఈ నెల ఒకటవ తేదీన శ్రీ గోపాలరెడ్డిని కలుసుకొని ఆయనను పరామర్శించారు.

రూర్కెలా ఉక్కు కర్మాగారం

న్యూఢిల్లీ జనవరి 4—గత డిసెంబర్ 31వ తేదీన ఆగిపోయిన రూర్కెలా ఉక్కు కర్మాగారంలోని "బ్లూమింగ్ ప్లాంట్‌నోమిల్" తిరిగి జనవరి ఒకటవ తేదీనుంచి పని ప్రారంభించింది. దీనికై కావలసిన కొన్ని ప్రత్యేక విభాగాలను జర్మనీ నుంచి తెప్పించారు. ప్రస్తుతం ఈ మిల్లు సంతృప్తికరంగా నడుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం

జనవరి 27 వ తేదీన తుది సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 4—ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఈ నెల 27 వ తేదీన ఇక్కడ సమావేశమౌతుంది. బహుశా ఇదే ఆఖరు సమావేశం కావచ్చు.

ఈ సమావేశంలో తాత్కాలికపు బడ్జెట్టుపై మంత్రివర్గం నిర్ణయాలను తీసికొనగలదని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు

ఈ బడ్జెట్టును మార్చి నెలలో జరిగే కొత్త అసెంబ్లీ సమావేశంలో ప్రతిపాదిస్తారు.

అణ్వాస్త్ర పరీక్షల నిషేధం

రష్యా కొత్త ప్రతిపాదన

మాస్కో, జనవరి 3— ఐక్యరాజ్యసమితి నిరాయుధీకరణ సంఘానికి సోవియెట్ ప్రభుత్వం పంపిన ఒక ప్రకటనను సోవియెట్ వార్తాసంస్థ "టాస్" నేడు ప్రకటించింది.

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ఎట్టి ఆలస్యం లేకుండా ఒప్పందం కుదుర్చుకొనడానికి రష్యా సిద్ధంగా వున్నట్టు ఈ ప్రకటనలో తెలియజేయబడింది.

నెహ్రూ, మీనన్‌లకు పాట్నా స్టేషన్‌లో అఖండ స్వాగతం

శ్రీకృష్ణపురి, జనవరి 4—

కాంగ్రెసు మహాసభలో పాల్గొనే నిమిత్తం ప్రధాని నెహ్రూ కటక్‌నుంచి విమానంలో నేడిక్కడ వచ్చినప్పుడు ఇరువైవేల మంది ప్రజలు హర్షధ్వానాలతో స్వాగత మిచ్చారు

విమానాశ్రయంలో బీహార్ గవర్నర్ శ్రీ జాకీర్ హుస్సేన్, ముఖ్యమంత్రి శ్రీ బినోదానంద్ ఝా, ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ జగ్జీవన్‌రామ్ ప్రభృతులు శ్రీ నెహ్రూను పూలమాలాలంకృతుని చేశారు.

తర్వాత శ్రీ నెహ్రూ టాపులేని కారు ఎక్కి పయనిస్తూ విమానాశ్రయంలో స్వాగత మివ్వడానికి వచ్చిన ప్రజలను తిలకిస్తూ కృతజ్ఞత తెలిపారు. ప్రజలు "చాచా నెహ్రూ జిందాబాద్" అంటూ నినాదాలు చేశారు విమానాశ్రయం దాటినతర్వాత జనసమూహం ఆయనను చుట్టివేసింది. కారు నెమ్మదిగా నడుస్తూంటే ప్రజలు ఆయనపై పూలను, పూలమాలలను విసిరారు.

శ్రీ కృష్ణమీనన్ రాక

ఇండియా రక్షణశాఖ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ ఢిల్లీనుంచి విమానంలో ఇక్కడకు రాగా, విమానాశ్రయంలో ఆయనకు ప్రజలు అఖండ స్వాగత మిచ్చారు.

"మీనన్ జిందాబాద్" అంటూ ప్రజలు హర్షధ్వానాలు చేస్తూ ఆయనను చుట్టివేశారు స్థానిక కాంగ్రెసు నాయకులు శ్రీ మీనన్‌ను పుష్పమాలాలంకృతుని చేశారు.

డి. ఎం. కె., స్వతంత్ర పార్టీల ఎన్నికలపాత్రు

చర్చలు విఫలమైనట్టుప్రకటన

మద్రాసు, జనవరి 3—ఎన్నికల ఒడంబడిక కోసం ద్రవిడ మున్నేట్ర కజగం, స్వతంత్ర పార్టీలమధ్య జరుగుతున్న ప్రయత్నాలు విఫలమైనాయి. తత్ఫలితంగా గత వారం ప్రకటించిన నియోజకవర్గాల ఒప్పందం కూడా విఫలమయినది.

ద్రవిడ మున్నేట్రకజగం నాయకుడు శ్రీ సి. ఎన్. అన్నాదొరై నేడీ విషయాన్ని వెల్లడిస్తూ, కొన్ని నియోజకవర్గాల విషయంలో విభిన్న అభిప్రాయాలు ఉత్పన్నమవడంవల్ల చర్చలు విఫలమయినాయని చెప్పారు.

అల్జీరియా అల్లర్లలో 34 మంది మరణం

అల్జీర్స్, జనవరి 4—అల్జీరియాలో నేడు జరిగిన అల్లర్లలో 34 మంది మరణించారని, 52 మంది గాయపడినారని తాజా సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఇండియాలోని దక్షిణ వియత్నాం కౌన్సల్-జనరల్ శ్రీ డోవాంగ్-లీ తమ ప్రెసిడెంట్ 52 వ జన్మదినోత్సవం సందర్భంలో జనవరి మూడవ తేదీ సాయంకాలం విందు చేసినట్టు న్యూఢిల్లీ వార్త.

లెబనాన్ మాజీ అధ్యక్షుడు కామిల్లి చామౌన్ అరెస్టు?

బాగ్దాద్ పత్రిక "అలహద్ అల్జాదీద్" కథనం

బాగ్దాద్, జనవరి 4—

లెబనాన్ మాజీ ప్రెసిడెంట్ కామిల్లి చామౌన్‌ను మొన్న అరెస్టు చేసినట్టు బాగ్దాద్ జాతీయ వార్తా పత్రిక "అలహద్ అల్జాదీద్" నిన్న తెలియజేసింది.

బేరూట్ నుంచి వచ్చిన కొంతమంది ప్రయాణీకులు ఈ విషయాన్ని తెలియజేసినట్టు ఆ పత్రిక పేర్కొంది.

గత ఆదివారంనాడు లెబనీస్ ప్రభుత్వంపై జరిగిన తిరుగుబాటుకు, చామౌన్ అరెస్టుకు సంబంధ మున్నదని ఆ పత్రిక తెలియజేసింది.

ఈ అరెస్టును గురించి వార్తలు పంపడాన్ని విలేకరులకు సైనిక సెన్సార్ అధికారులు విజ్ఞప్తి చేసినట్టు బేరూట్‌నుంచి వచ్చిన ప్రయాణీకులు తెలియజేశారట.

మాజీ ప్రెసిడెంట్ చామౌన్ గృహనిర్బంధంలో వున్నట్టు బాగ్దాద్ రేడియోనుంచి వస్తున్న వార్తలను గురించి తమకేమీ తెలియదని బేరూట్‌లోని అధికారులు తెలియజేశారు.

బేరూట్‌లో అరెస్టులు

బేరూట్, జనవరి 4— గత ఆదివారం తిరుగుబాటు సందర్భంగా రక్షక బలాలు బేరూట్ పరిసర ప్రాంతాలలో దాడులు జరిపినందుకు 2,500 మందిని అరెస్టు చేసినట్టు నిన్న ఇక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా అరుగురు నేషనలిస్టు సోషలిస్టుపార్టీ సభ్యులు మరణించినట్టు ఒక అధికార ప్రకటన తెలియజేసింది.

నేషనలిస్టు సోషలిస్టుపార్టీ సభ్యుడు ఒక రిట్లో పార్టీకి చెందిన రహస్యపత్రాలు, మందుగుండు సామగ్రి పట్టుబడ్డాయని ఆ అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

కువైట్‌పై ఇరాక్ దాడి ప్రమాదం: బ్రిటిష్‌వర్గాల ఖండన

లండన్, జనవరి 4— కువైట్‌లోని పెట్రోల్ గనులను స్వాధీనపరచుకొనడానికి ఇరాక్ వచ్చే కొద్దిరోజులలోపు ప్రయత్నించ వచ్చునని మధ్యప్రాచ్యంలో బ్రిటిష్ సైన్యాలను హెచ్చరించడం జరిగిందంటూ వచ్చిన వార్తలు కేవలం ఊహాగానాలేనని అధికార వర్గంవారు ఒకరు నిన్న ఇక్కడ అన్నారు.

కువైట్‌లో వున్న బ్రిటిష్ సైన్యాలను మళ్ళీ హెచ్చరించడం గాని అదనంగా సర్దుబాటు తీసుకొనడంగాని, జరగలేదని ఆ వర్గం వారు పేర్కొన్నారు.

క్రిస్‌మస్ సందర్భంగా మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తత పెరిగినందున కొద్దిపాటి అగ్రస్థ చర్యలు తీసుకొనడం జరిగినట్టు డిసెంబర్ 26 వ తేదీన రక్షణ మంత్రిత్వశాఖ విడుదల చేసిన ప్రకటనలో తెలియ జేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుని హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

ప్రపంచంలో అది ఏకాకి అయిపోయి, బాధపడుతుంది" అని ఆయన చెప్పారు.

పశ్చిమ ఇరియన్ వివాదాన్ని ప్రస్తావించి, రెండు మూడు నెలలలో అక్కడ దచ్చి పరిపాలనకు స్వస్తి జరుగుతుందనే ఆశాభావాన్ని శ్రీ రెడ్డి వ్యక్తపరిచారు.

లడాక్ ప్రాంతంలో చైనా దురాక్రమణను గురించి ప్రస్తావించి "చైనా దురాక్రమణ సమస్య అలాగేవున్నది. ఈ సమస్యను విస్మరించడానికి వీలులేదు. ఎంత పెద్ద రాజ్యమైనా, ఎంత బలవత్తర రాజ్యమైనా ఇండియాలో తిష్టవేయడాన్ని అంగీకరించబోము" అని ఆయన పునరుద్ఘాటించారు.

పోర్చుగీసు వలసవాదమైనా లేక చైనా పాకిస్థాన్ దురాక్రమణ అయినా స్వస్తిచెప్పడానికి ఇండియా ప్రజలు అన్ని చర్యలను తీసుకొనడానికి కృతనిశ్చయులైనట్టు శపథం చెయ్యాలని ఆయన కోరారు.

దేశంలో ఆర్థిక పరిస్థితి గురించి ప్రస్తావించి, ఇండియాలో మహత్తరమైన అభివృద్ధి జరిగిందని, అనేక సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఉత్తమ మార్గాలను అనుసరించిందని, ప్యాక్టరీలు, పరిశ్రమలు నెలకొల్పడంలో మనకు అన్నివిధాలా సహాయపడిన దేశాలకు కృతజ్ఞత తెలుపవలసి వ

జాగృతి చిత్రవారి "వదండి ముందుకు" చిత్రంలో జగ్గయ్య, జమున

చిత్ర జ్యోతి

సినిమా పరిశ్రమకు పరికరాల ఉత్పత్తి

ఇండియాలో సినిమా పరిశ్రమకు అవసరమైన పరికరాలను ఇండియాలోనే ప్రభుత్వ రంగంలోగాని, ప్రయివేట్ రంగంలోగాని ఉత్పత్తి చేసే అవకాశాలను గురించి ఆలోచించడానికిగాను, అలాంటి పరికరాల జాబితాను తయారు చేయవలసిందని కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ మనుభాయ్‌షా బొంబాయిలో పరిశ్రమ నాయకులను అడిగారని తెలుస్తున్నది

ఈ పరికరాలను ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీల స్థాపనకు ఎవరైనా ముందుకు వచ్చేట్టయితే వారికి ప్రభుత్వం సహాయం చెయ్యగలదని, ఇప్పుడు కొన్ని ప్రెసిషన్ పరికరాలను ఉత్పత్తిచేసే ప్రభుత్వ కర్మాగారాలలో ఫిల్మ్ పరికరాలనుకూడా కొన్నిటిని ఉత్పత్తి చేసే అవకాశా లున్నాయేమో చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఊటీలో నెలకొల్పే ఫ్యాక్టరీలో 1962 అక్టోబరునుంచి ముడిఫిలిమ్ ఉత్పత్తి అయి పరిశ్రమకు అందగలదని కూడా ఆయన తెలియ జేశారు.

ఇటీవల శ్రీ షాకు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ అధ్యక్షుడు శ్రీ మెహబూబ్‌ఖాన్ బొంబాయిలో విందు చేసినప్పుడు మంత్రి పై విధంగా తెలిపారు.

మేకప్ వస్తువులనుంచి ముడిఫిలిమ్ వరకు ప్రతిదాన్ని విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్న ప్రస్తుత పరిస్థితులలో, ఇండియాలోనే వీలైనన్ని పరికరాలను ఉత్పత్తి చేసుకొనడం ప్రారంభిస్తే, అటు సినిమా పరిశ్రమకు అనుకూలంగా ఉండడమే గాక, ఏటా బోలెడుధనం విదేశ మారకం క్రింద పోవలసిన అవసరం వుండకుండా పోతుంది. కనుక ఈ సూచనపై ప్రభుత్వము, పరిశ్రమ మరింత శద్ధతో ఆలోచించడం అత్యవసరం.

సెన్సార్ షిప్ సలహాదార్లు

సెన్సార్‌షిప్ విధానంవల్ల సినిమా పారిశ్రామికులకు కలుగుతున్న ఇబ్బందులను నివారించడానికి, పరిశ్రమలోని ప్రముఖ వ్యక్తులతో ఒక సలహాదారుల సంఘాన్ని ఏర్పరచాలన్న సూచనను కేంద్ర ప్రభుత్వం ఆమోదించినట్టు తెలుస్తున్నది. ఈసంఘంలో క్రియాశీలకులు మెహబూబ్‌ఖాన్, బిమల్‌రాయ్, శాంతారాం, బి. ఆర్. చోప్రా సభ్యులుగా ఉంటారు.

చిత్రాలలో కత్తిరింపులవద్ద, "ఎ, యు" సర్టిఫికేట్లను ఇవ్వడం వద్ద వచ్చే వివాదాల సందర్భంలో ఈ సంఘం సెన్సార్ బోర్డుకు సలహా లిస్తుంది.

సెన్సార్‌షిప్ నియమాలను అమలు జరపడంలో సినిమా పారిశ్రామికులకు కలుగుతున్న అసంతృప్తిని ఈ సలహాదారుల సంఘ నియామకం చాలవరకు తొలగించగలదని ఆశించవచ్చు.

అయితే ప్రస్తుతం నియమించబడుతున్న నలుగురు సభ్యులు బొంబాయి పరిశ్రమకు ప్రతినిధులు. కనుక ఇతర సినిమా నిర్మాణ కేంద్రాల నుంచి కూడా కొందరు ప్రతినిధులను తీసుకుని సభ్యులుగా నియమించడమో, లేక ఆ యా కేంద్రాలకు వేర్వేరు సలహాదార్లల సంఘాలను స్థాపించడమో చేస్తే ఈ కార్య మరింత సమగ్రంగా వుంటుంది.

భారతీయ చిత్రాల సంఖ్య

1961 లో 320 చిత్రాలు నిర్మించి జపాను తర్వాత ప్రపంచంలోనే రెండవ స్థానాన్ని సంపాదించిన ఇండియా 1961 లో దాదాపు 300 చిత్రాలకంటె ఎక్కువ ఉత్పత్తి చేయలేకపోయిందని తెలుస్తున్నది. ఇండియాలో చిత్రసంఖ్య ఈ విధంగా కొంత తగ్గడానికి కారణం ఎగ్జిజ్ సుంకం విధింపు, ధనకొరత, కఠినమైన సెన్సార్ షిప్ నిబంధనలు అని పరిశ్రమలోనివారు ఆరోపిస్తున్నారు.

సినిమా కళలో శిక్షణ సంస్థ

పూనాలో ప్రభుత్వం స్థాపించిన ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ అడుగుజాడలలో కలకత్తాలో మరొక శిక్షణ సంస్థ నెలకొనబోతున్నది అయితే ఇది ప్రభుత్వానికి సంబంధించినది కాదు. బెంగాలీ సినిమా పరిశ్రమలో అనుభవ శాలురైన కొందరు టెక్నీషియనులు చేరి ఈ సంస్థను నెలకొల్పుతారట ఈ సంస్థలో నటన, సినేరియో రచన, కాస్ట్యూముల తయారీ, మేకప్ మొదలైన వాటిలో ఔత్సాహికులకు శిక్షణ ఇస్తారట.

ఢిల్లీలో హాలీవుడ్ చిత్రం షూటింగ్

"డే ఆఫ్ డార్క్‌నెస్"అనే చిత్రాన్ని నిర్మిస్తున్న హాలీవుడ్ దర్శకుడు మార్క్ రాబ్సన్ ఈ మధ్య న్యూఢిల్లీలోని రాజపథ్‌లో కొన్ని బ్రహ్మాండమైన జన సమూహ దృశ్యాలను ఫిల్మ్‌తీశారు. గాంధీజీ హత్యానంతరం జరిగిన ఊరేగింపుకు సంబంధించిన ఈ దృశ్యాలలో పదివేల మంది జనం పాల్గొన్నారు. ఈ మధ్య నాలుగు వారాలుగా మార్క్‌రాబ్సన్ ఢిల్లీ చుట్టుప్రక్కల ప్రదేశాలలో షూటింగ్ జరుపుతున్నాడు. గాంధీజీ హత్యోదంతానికి ప్రాధాన్యం గల ఈ చిత్రంలో హార్స్ట్‌బుకాల్జ్, జోసఫ్ ఫెరర్, రాబర్ట్ మోర్లీ మొదలైన ప్రముఖ విదేశీయ నటులు, కైరాజ్, అచలావసన్ దేవ్, జగదీష్‌రాజ్ మున్నగు భారతీయ నటులు నటిస్తున్నారు.

జాగృతి చిత్రవారి "వదండి ముందుకు"లో జగ్గయ్య, జి. వరలక్ష్మి

హిందీ చిత్రాలు

మైహూఁ జాదూగర్

కైరాజ్, చిత్రా, తివారీ, గోపాల్ మెహగల్, ఉమాకాంత్, రవికాంత్ మున్నగువారితో చౌధురి నిసీ కార్పొరేషన్ వారు "మైహూఁ జాదూగర్" అనే చిత్రం తీస్తున్నారు ఈ చిత్రం దర్శకుడు జాగర్‌కిషోర్ సంగీత దర్శకుడు నౌషాద్.

మెహందీలగే మేరేహాత్

లైమ్‌లైట్‌వారు నిర్మిస్తున్న ఈ చిత్రంలో అశోక్‌కుమార్, అచలావసన్ దేవ్, మృదులా వర్మన్, నందా, శశికపూర్ మున్నగువారు నటిస్తున్నారు. దర్శకుడు నూరజ్ ప్రకాష్ సంగీత దర్శకులు కల్యాణ్‌జీ, ఆనంద్‌జీ.

సయీరాబాను చిత్రం

ఫిల్మ్‌యుగ్ సంస్థ తరపున నిర్మాత జె. ఓం ప్రకాశ్ నిర్మిస్తున్న కొత్తచిత్రంలో రాజేంద్ర కుమార్, అందాల తార సయీరాబాను నటిస్తున్నారు. దీనికి దర్శకుడు మోహన్ కుమార్. సంగీత దర్శకులు శంకర్, జైకిషన్. నైనిటాల్ పర్వత శ్రేణి వద్ద వ్యావసాయిక పరిసరాలలో ఈ చిత్రాన్ని ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించనున్నారు.

నక్లీ నవాబ్

జార్ ప్రొడక్షన్స్‌వారు నిర్మిస్తున్న "నక్లీ నవాబ్" చిత్రంలో కొన్ని దృశ్యాలను హైదరాబాద్‌లో బాట్ డోర్‌లో "షూట్" చేయనున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు తారాహరీష్. సంగీతం బాబుల్. అశోక్‌కుమార్, షకీలా, మనోజ్ మున్నగువారు ఈ చిత్రంలో నటిస్తున్నారు.

కాబూలీఖాన్

కె. అమర్‌నాథ్ ప్రొడక్షన్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న "కాబూలీఖాన్" చిత్రంలో అజిత్, హెలెన్, రజ్జు, ఎమ్. ఖాన్, ఆయుత్‌రాజ్, శాంపన్ మున్నగువారు నటిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు నిర్మాత కె. అమరనాథ్. సంగీత దర్శకుడు చిత్రగుప్త.



సుబోధ్ ముఖర్జీ ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మించిన "జంగ్లీ"లో షమ్మీకపూర్, సయీరాబాను

సోవియెట్ యూనియన్‌లో:

"యుద్ధము - శాంతి" చలనచిత్ర నిర్మాణం

ప్రపంచస్థాయిలో అత్యుత్తమ నవలలలో ఒకటైన "వార్ అండ్ పీస్"ను రష్యాలో చలనచిత్రంగా నిర్మించనున్నారు. నిర్మాత, దర్శకుడు, నటుడు అయిన సెర్గీ బొండార్చుక్ ఈ చిత్రాన్ని తీస్తున్నారు.

అయిదేళ్ళ క్రితం యీ నవలతో హాలీవుడ్‌లో ఒక గొప్ప చిత్రం తీశారు. అందులో నటాషాగా ఆడ్రే హెప్‌బర్న్, పియర్‌గా హెన్రీ ఫోండా, ప్రిన్స్ ఆండ్రీగా మెల్ ఫెరర్ ప్రతిభావంతంగా నటించారు.

ప్రస్తుతం రష్యాలో తీయబోతున్న ఈ చిత్రం నెపోలియన్ రష్యాపై జరిపిన దండయాత్ర నాటి వాతావరణాన్ని నవలకు మరింత సన్నిహితంగా, వాస్తవికంగా చిత్రించగలదని భావిస్తున్నారు పాత్రధారుల కోసం నిర్మాత బొండార్చుక్ రష్యా అంతటా ఇంకా గాలిస్తున్నారు. నటాషా పాత్ర దరించగల వారికోసం వందలాది అభ్యర్థినులను ఇంటర్వ్యూచేసి, పరీక్ష చేస్తున్నారు. యుద్ధ దృశ్యాలు ఈ చిత్రంలో ప్రధానాకర్షణగా ఉంటాయి కనుక వాటిని 150 ఏళ్ళ క్రితం పరిస్థితులకు అనుగుణంగా, సహజంగా వుండేట్టు చిత్రించడానికై క్రమతీసుకుంటున్నారు. రష్యన్ రాకెట్ సేనల అధిపతి మార్షల్ మోస్కాలెంకో ఈ చిత్రం యుద్ధ దృశ్యాలకు సాంకేతికమైన సలహాలిస్తారు.

టెనెస్సీ విలియమ్స్ నాటక చిత్రం

ప్రముఖ అమెరికన్ రచయిత టెనెస్సీ విలియమ్స్ రచించిన నాటకాలు రంగస్థలంపైనే కాక, సినిమా రంగంలో కూడా గొప్ప ప్రజాదరం పొంది నిర్మాతలలో మంచి గిరాకీ సంపాదించాయి. "స్ట్రీట్‌కార్ నేమ్డ్ డిజైర్", "రోజ్‌టాటూ" మొదలైన ఆతని నాటకాలు దాదాపు అన్నీ చిత్రాలుగా రూపొందాయి. అయితే ఇవన్నీ జీవితంలోని క్షోభను, చీకటిని, సంఘర్షణను ఆధారం చేసుకున్నవే. టెనెస్సీ విలియమ్స్ రచించిన మొదటి కామెడీ నాటకం "పీరియడ్ ఆఫ్ అడ్జస్ట్‌మెంట్" ఈసారి చలనచిత్రంగా రూపొందనున్నది. దీన్ని ఎమ్ జి ఎమ్ వారు నిర్మిస్తున్నారు.

"స్వీట్ బర్డ్ ఆఫ్ యూత్" అనే మరొక విలియమ్స్ నాటకాన్ని ఎమ్ జి ఎమ్. వారు ఇటీవలనే చిత్రం తీశారు. ఇందులో పాల్ న్యూమన్, జిరల్డైన్ పేజ్ నాయక నాయికలుగా నటించారు.

రాఖీ

తమిళ నటులు తంగవేలు, షణ్ముగం మద్రాసులో నిర్మిస్తున్న "రాఖీ" హిందీ చిత్రంలో అశోక్ కుమార్, వహీదా, ప్రదీప్ కుమార్ మున్నగువారు నటిస్తున్నారు. తమిళంలో ఈ కథతో చిత్రాన్ని డైరెక్టు చేసిన భీమ్‌సింగ్ ఈ హిందీ చిత్రానికికూడా దర్శకుడు. సంగీతం రవి. లతామంగేష్కర్, రవి పాడిన రెండు పాటలను ఈమధ్య రికార్డు చేశారు.

షాదీ

బిహార్ ఫిలిమ్స్‌వారు నిర్మిస్తున్న "షాదీ" చిత్రం పూర్తి కావచ్చింది. ఈ చిత్రంలో బలరాజ్‌సహానీ, సయీరాబాను, మనోజ్, ధర్మేందర్, ఇంద్రాణీముఖర్జీ, సులోచన, రాజ్‌మెహ్రా, రణధీర్, మోహన్ చోటీ, ఓంప్రకాష్ మున్నగువారు నటిస్తున్నారు దర్శకులు కృష్ణన్, పంజు. సంగీతదర్శకుడు చిత్రగుప్త

ధర్మపుత్ర

బి. ఆర్. చోప్రా నిర్మించిన "ధర్మపుత్ర" చిత్రాన్ని ఈ నెల 26 వ తేదీన రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో దేశమంతటా విడుదలచేస్తున్నారు. ఈ చిత్రంలో మాలా సిన్హా, బీరూపరాయ్, శశికపూర్, ఇంద్రాణీ ముఖర్జీ, రహమాన్, మన్‌మోహన్ కృష్ణ, శబనమ్, రాజేంద్రకుమార్ మున్నగువారు నటించారు.

దర్శకుడు: యశ్‌చోప్రా, సంగీతదర్శకుడు: ఎన్. దత్త, కథా వ్యాఖ్యాత: దిలీప్ కుమార్.

విశ్వశాంతివారి "స్త్రీ జీవితం"లో పద్మిని, రాగిణి

చిత్రవార్తలు

స్త్రీ జీవితం

విశ్వశాంతివారి "స్త్రీ జీవితం" ఈ నెల 12 వ తేదీన విడుదల కానున్నది ఈ చిత్రంలో శివాజీ గణేశన్, పద్మిని, రాగిణి, కన్నాంబ, టి ఆర్. రామచంద్రన్, తంగవేలు మున్నగువారు నటించారు. దర్శకుడు ఆర్. ఎస్. మణి. మాటలు సముద్రాల జూనియర్, పాటలు సముద్రాల సీనియర్ రచించారు. సంగీత దర్శకుడు పామర్తి. స్క్రీన్‌ప్లే శ్రీధర్ రచించారు. నిర్మాత యు. విశ్వేశ్వరరావు.

మోహినీరుక్మాంగద

భాస్కర్ ప్రొడక్షన్స్‌వారి పౌరాణిక చిత్రం "మోహినీరుక్మాంగద" కూడా ఈ నెల 12 వ తేదీన విడుదల కానున్నదని తెలుస్తున్నది. ఈ చిత్రంలో జమున, కృష్ణకుమారి, నురఖి బాలసరస్వతి, రేలంగి బాలయ్య, కాంతారావు, మిక్కిలినేని మొదలైనవారు నటించారు. దర్శకుడు ప్రకాశరావు. సంభాషణలు డి. వరవరాజ వ్రాశారు. సంగీత దర్శకత్వాన్ని మంటపాల నిర్వహించారు. ఈ చిత్రాన్ని ప్రీమియర్ ఫిలిమ్స్‌వారు విడుదల చేస్తున్నారు.

ఆరాధన

ఈ నెలాఖరికిగాని, వచ్చే నెలలోగాని జగపతివారి "ఆరాధన" విడుదల కావచ్చునని తెలుస్తున్నది. నాగేశ్వరరావు, జగ్గయ్య, సావిత్రి, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య, గిరిజ, రాజశ్రీ మొదలైన ప్రసిద్ధ తారాగణంగల ఈ చిత్రాన్ని వి. మధుసూదనరావు డైరెక్టుచేస్తున్నారు. సంభాషణలను ఆత్రేయ రచించారు. పాటలు శ్రీశ్రీ ఆరుద్ర, చిరంజీవి వ్రాశారు. సంగీత దర్శకుడు ఎస్. రాజేశ్వరరావు.

గులేబకావళి

ఎన్. ఎ. టి. వారి బ్రహ్మాండమైన జానపద చిత్రం "గులేబకావళి" ఆంధ్రప్రదేశ్ అంతటా విడుదల అవుతున్నది. ఎన్. టి. రామారావు, జమున, నాగరత్నం, ముక్కామల, రాజనాల, లంక సత్యం, పద్మనాభం, నల్ల రామ్మూర్తి, పేకేటి, ఋష్యేంద్రమణి, నురఖి బాలసరస్వతి, కె. వి ఎస్. శర్మ, ఛాయాదేవి మొదలైనవారు ఈ చిత్రంలో నటించారు. దర్శకత్వాన్ని, సంగీత దర్శకత్వాన్ని కూడా ఎన్. ఎ టి బృందమే నిర్వహించింది. సముద్రాల జూనియర్ మాటలు, సి. నారాయణరెడ్డి పాటలు వ్రాశారు భారీ సెటింగులు, అస్థిపంజరంతో పోరాటం వంటి సన్నివేశాలు ఈ చిత్రంలో ఆకర్షణలుగా వుండగలవు

వదండి ముందుకు

జాగృతి చిత్రవారు నిర్మిస్తున్న "వదండి ముందుకు" చిత్రంలో ఇటీవల దక్షిణభారతదేశ పరిశ్రమలో ఎన్నడూ ఉపయోగించారని అన్నారెడ్ ఫిలిమ్‌ను ఉపయోగించారని తెలుస్తున్నది. ఈ ఫిలిమ్‌ను ప్రత్యేకంగా ఈ చిత్రంకోసం అమెరికా నుంచి తెప్పించారు. కట్టవగలు సూర్యకాంతిలో షూట్‌చేసిన దృశ్యాలను కూడా ఈ ఫిలిమ్‌పై రాత్రి దృశ్యాలుగా చూపించడానికి వీలున్నది. చిత్రంలో క్లయిమాక్స్ సన్నివేశ మంతటిని ఈ ఫిలిమ్‌లోనే తీశారు ఈ సన్నివేశంకోసం నిర్మాతలు వాడరేవు వద్ద ఒక పెద్ద కుటిల్లును ప్రత్యేకంగా నిర్మించి షూటింగ్ జరిపారు.

గుండమ్మ కథ

విజయవారి "గుండమ్మ కథ" చురుకుగా తయారవుతున్నట్టు తెలుస్తున్నది. ఈ చిత్రములో ప్రధాన పాత్రలైన అన్నదమ్ములుగా నాగేశ్వరరావు ఎన్ టి రామారావు, అక్కచెల్లెళ్లుగా సావిత్రి, జమున, తదితర ముఖ్య పాత్రలను ఎన్. వి. రంగారావు రమణారెడ్డి, హరనాథ్, మిక్కిలినేని, సూర్యకాంతం, విజయలక్ష్మి, ఛాయాదేవి నటిస్తున్నారు. నిర్మాతలు: నాగిరెడ్డి, చక్రపాణి. దర్శకుడు: కె కామేశ్వరరావు సంగీతం: ఘంటసాల. కథ: చక్రపాణి. మాటలు: డి. వరవరాజు, పాటలు: పింగళి నాగేంద్రరావు.

ఆకాశవాణి ద్వారా ఎన్నికల ప్రచారం

గుర్తించబడిన 16 పార్టీలకు అవకాశం

న్యూఢిల్లీ, జనవరి 3—

దేశంలో ప్రప్రథమంగా గుర్తించబడిన 16 రాజకీయపార్టీలు తమ ఎన్నికల ప్రచారాన్ని రేడియోద్వారా నిర్వహించుకొననున్నాయి.

జనవరి 27 నుంచి ఫిబ్రవరి 18 తేదీల మధ్య 20 రోజులలో ఆరువందల నిమిషాల కాలాన్ని వారికి పంచుతారు.

జనవరి 30 వ తేదీమాత్రం సెలవుదినంగా వుంటుంది.

ఏ పక్షమైనా పార్లమెంటులోగాని, శాసనసభలోగాని ప్రస్తుతం కలిగివున్న స్థానాలు, రానున్న ఎన్నికలలో అది పోటీ చేయనున్న సీట్లు మొత్తం కలుపగావచ్చిన సంఖ్య నిష్పత్తి, వారికి కాలాన్ని కేటాయించడానికి ప్రమాణంగా వుంటుంది.

గత డిసెంబర్ మొదటితేదీన ఎన్నికల సంఘం, గుర్తించబడిన పక్షాల ప్రతినిధులతో ప్రసార సౌకర్యాల విషయంపై చర్చలుజరిపి ఒకపథకాన్ని ప్రకటించింది.

ఈ పథకం అందరికీ ఆమోదయోగ్యంగా వుండగలదని అది భావిస్తున్నది.

గుర్తించబడిన పక్షాలకు లేఖ రాస్తూ, ఆకాశవాణి దృక్పథంనుంచి భారత ప్రభుత్వం ఇందుకు ఆమోదించినట్టు ఎన్నికల సంఘం వెల్లడించింది.

ప్రసార కార్యక్రమాన్ని ఈ విధంగా విభజించారు:

20 రోజులకు రోజుకు 15 నిమిషాల వంతున కేంద్ర, రాష్ట్రాలకు ఒక్కొక్కదానికి 300 నిమిషాల చొప్పున వుంటుంది

కేంద్రానికి సంబంధించిన ప్రసార కార్యక్రమాన్ని ఢిల్లీనుంచి ప్రసారం చేస్తారు.

ఇండియా అంతటా వినవీలయే ఉద్దేశంతో చేయనున్న ఈ ప్రసారాన్ని ఇతర కేంద్రాలు రిలే చేస్తాయి.

ఈ కార్యక్రమం రాత్రి 8-45 గంటల నుంచి 9 గంటలవరకు వుంటుంది.

ఈ ప్రసారకార్యక్రమ అవకాశాన్ని పొందనున్న పార్టీలు ఇవి:

కాంగ్రెస్, ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టు, జనసంఘం, సోషలిస్టు, స్వతంత్రపార్టీలు.

గుర్తించబడిన పార్టీ మరిఏదైనా పార్లమెంటు నియోజకవర్గాలలో అరవవంతుకు తగ్గకుండా తన అభ్యర్థులను నిలబెట్టే పక్షంలో దానికి కూడా ఈ అవకాశం లభిస్తుంది.

రాష్ట్రప్రసార కార్యక్రమానికి పైవిధంగా నిర్దిష్ట సమయమంటూ లేదు.

ప్రత్యేకరాష్ట్రాలలో ప్రధాన ప్రసార కేంద్రంనుంచి ప్రసారమైన కార్యక్రమాన్ని ఆ రాష్ట్రంలోని ఇతర కేంద్రాలు రిలే చేస్తాయి.

జమ్మూ, కాశ్మీర్, కేరళ, ఒరిస్సాలలో తప్ప మిగిలిన ప్రతిరాష్ట్రంలోను 20 రోజులలోను రోజుకు 15 నిమిషాల వంతున అకాశవాణి కొంత కాలాన్ని కేటాయిస్తుంది

అసెంబ్లీ నియోజకవర్గాలలో ఆరవవంతుకు తగ్గకుండా తమ అభ్యర్థులను పోటీకి పెట్టిన పార్టీ ఏదైనా ఈ ప్రసార అవకాశాన్ని పొందగలుగుతుంది.

ఏ భాషలో ప్రసారంకావాలిఅనే విషయం మాట్లాడేవాని ఇష్టాఇష్టాలతో వుంటుంది.

ముందుగా నిర్ణయించబడినచోట. నిర్ణీత సమయంలో ఈ ప్రసంగాలను టేప్‌రికార్డ్ చేస్తారు.

ప్రసారాలపై సెన్సార్ నిబంధనలులేవు, అయితే, వక్తలు తమ ప్రసంగాలను ఉన్నత, ఉత్తమ విధానాలలో కొనసాగిస్తారని ఎన్నికలసంఘం ఆశాభావం వెల్లడించింది.

పార్లమెంటరీ సాంప్రదాయానికి విరుద్ధమైన భాషను వక్తలు ఉపయోగించరాదని ఎన్నికల సంఘం సూచించింది

వక్త తన పార్టీవిధానాన్ని వివరించడానికి, పోటీచేస్తున్న ఇతరపక్షాల విధానాలను సౌమ్యంగా విమర్శించడానికి మాత్రమే ఈ కార్యక్రమం పరిమితమై వుంటుంది.

వ్యక్తిగత విమర్శలుగాని, కొందరు వ్యక్తులకోసం ప్రత్యేక ప్రచారాలుగాని ఆకాశవాణి ద్వారా జరగరాదు

ప్రత్యేకించి, వ్యక్తులపట్ల అమర్యాదకర విషయాలను ప్రస్తావించరాదు.

మతం, తెగ, జాతి, కులం, వర్గం మొదలైనవాటి ప్రాతిపదికపై ఏ విధమైన ప్రచారాలను జరపరాదు.

జాతి, మత, కులాలపై నిందాపూరితమైన ప్రసంగాలు, దూషణ భూషణలు చేయగూడదు.

ఇండియా స్నేహసంబంధాలను నెరపుతున్న విదేశాల విషయంలో ప్రతికూల ప్రస్తావనలు చేయకూడదు.

ఏ ఏ పార్టీలకు ఏ ఏ దినాలు కేటాయించేది కేంద్ర ప్రసారాలకు చీఫ్ ఎలక్షన్ కమిషనర్, రాష్ట్ర ప్రసారాలను రాష్ట్ర ఎలెక్టోరల్ అధికారి జాబితాను తయారు చేస్తారు

ఒక్కొక్క పక్షానికి లభ్యమయ్యే మొత్తం కాలాన్ని సాధ్యమైనంత త్వరలో లెక్కించి ఆ యా పార్టీలకు తెలియచేస్తారు.

ఇందులో పాల్గొనే పార్టీలలో ఒక్కొక్కటి న్యూఢిల్లీలో వుండు సంఘానికి ఒక ప్రతినిధిని నామినేట్‌చేస్తాయి.

ఆ సంఘానికి చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ కన్వీనర్‌గా వుంటారు.

అంతేకాక వివరాలు రూపొందించడంలోను, ఏవైనా విభేదాలు ఎప్పుడైనా తలెత్తే పక్షంలోను ఆయన మధ్యవర్తిగా వుంటారు.

అటువంటి సంఘాలే రాష్ట్రాల రాజధాని నగరాలలో కూడా వుంటాయి.

వాటికి చీఫ్ ఎలెక్టోరల్ అధికారి కన్వీనర్‌గాను, మధ్యవర్తిగాను వుంటారు.

గుర్తించబడిన 16 పార్టీలు ఇవి:

కాంగ్రెస్, ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టు, జనసంఘ్, సోషలిస్టు, స్వతంత్ర, హిందూ మహాసభ, రామరాజ్యపరిషత్తు, రిపబ్లికన్, జార్ఖండ్, ముస్లిం-లీగ్, ద్రవిడ మున్నేత్ర కజగం, పెజంట్స్ అండ్ వర్కర్స్, గణతంత్ర పరిషత్తు, అకాలీదళ్, ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీలు.

రెండు దఫాల పన్నును వసూలు చేయడాన్ని నివారించే నియత్రం ఇండియా, ఫిన్‌లెండుల మధ్య జరిగిన ఒప్పందాన్ని ఉభయ ప్రభుత్వాలు ధ్రువపరచినట్టు న్యూఢిల్లీలో అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

తూర్పు ఆఫ్రికా వాణిజ్యప్రతినిధి వర్గం

ఇండియా రాక

న్యూఢిల్లీ, జనవరి 4— తూర్పు ఆఫ్రికా-భారతదేశాలమధ్య వాణిజ్యాన్ని పెంపొందించే అవకాశాలను పరిశీలించడానికై తూర్పు ఆఫ్రికా నుంచి 12 మంది సభ్యులతో కూడిన వాణిజ్య ప్రతినిధివర్గం జనవరి 10వ తేదీన ఇక్కడకు వస్తున్నది.

కీన్యా వాణిజ్య మంత్రి శ్రీ ముసైర్ అధ్యక్షతన వచ్చే ఈ ప్రతినిధివర్గం సభ్యులలో కీన్యా, ఉగాండాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, వర్తకులు కూడా వున్నారు.

ఈ ప్రతినిధి వర్గం భారత ప్రభుత్వ మంత్రులు, అధికారులతోనూ చర్చలు, కలకత్తాలలో వ్యాపారస్థులతోనూ చర్చలు జరుపుతారు. ఈ ప్రతినిధివర్గం తిరిగి జనవరి 14 వ తేదీన తూర్పు ఆఫ్రికా బయలుదేరి వెడతారు.

మేజర్ టిటోవ్

రెండు రోజులపాటు బర్మాలో పర్యటించగలరట

రంగూన్, జనవరి 3— ద్వితీయ సోవియెట్ రోదసియాత్రికుడు మేజర్ టిటోవ్ ఇండోనీసియా పర్యటన ముగించుకొని తిరిగి స్వదేశానికి వెళ్ళేముందు బర్మాలో రెండురోజులపాటు ఉంటారు. తమదేశంలో పర్యటించవలసిందిగా బర్మా ప్రభుత్వం ఆయనను ఆహ్వానించింది.

మేజర్ టిటోవ్ జకర్తా వెడుతూనే దిక్కుడ కొందినేపు ఆగాడు.

టెండరు ప్రకటన

మచిలీపట్నం మునిసిపాలిటీ

ఈ క్రింద ఉదహరించబడిన పనులకు నిర్ణీత ఫారములుగల సీలువేసిన టెండర్లు 25-1-62 వ తేదీ సాయంత్రం 4 గంటలకు లోపుగా మునిసిపల్ కమిషనర్‌గారికి చేరాలి. మునిసిపల్ కార్యాలయంలో ఆ రోజునే 4-30 గంటలకు కమిషనరుగారిచేగాని, ఆయన నియమించిన మరే వ్యక్తిచేగాని టెండర్లు తెరువబడును. ఏ కారణాలు తెలియజేయకుండానే టెండర్లను ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికిగాని కౌన్సిల్ తగిన అధికారాలను కల్గి ఉన్నది.

టెండరు ఫారములు మునిసిపల్ ఇంజనీరుగారి కార్యాలయంలో 24-1-62 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు ఇవ్వబడతాయి. మునిసిపల్ ట్రెజరీలో ఒక్కొక్క టెండరు ఫారముకు 15 రూపాయలు చెల్లించాలి. నిర్ణీత తేదీ లోపుగానే టెండరు ఫారములను తీసుకోవలెను తప్ప ఆ రోజు గడచిన తర్వాత కొన్న టెండరు ఫారములు అంగీకరించబడవు పనులకు సంబంధించిన ఎమ్. డి. ఎస్. ఎస్. మరియు కాంట్రాక్టు డాక్యుమెంట్లను మునిసిపల్ ఇంజనీరు (సివిల్) గారి కార్యాలయంలో ఆఫీసు పనిచేయు కాలంలో చూడవచ్చును.

పని వివరము: మునిసిపల్ కార్యాలయ భవన నిర్మాణము.

పని విలువ: 1, 33, 000 రూపాయలు.

టెండరు డిపాజిట్: 6,650 రూపాయలు.

ముగించవలసిన కాలం: 18 మాసాలు.

(సం) ఎస్. ఎమ్. ముర్తుజ,
కమిషనర్.

రేవుల వేలంపాట నోటీసు

ఏలూరు హైవేస్ డివిజన్‌లో వున్న యీ దిగువ చెప్పబడిన రేవులను ది 1-4-1962 నుండి ది 31-3-1963 తో అంతమయ్యే ఒక సంవత్సరమునకు, నడుపుకొనే హక్కును వాటికి ఎదురుగా గుర్తించబడిన ఆ యా తేదీలలో ఉదయము 11 గంటలకు ఆ యా స్థలములలో వాటికి సంబంధించిన హైవేస్ అసిస్టెంటు ఇంజనీరు వారికి కవులుకు వేలం వేయబడును. పదరు రేవు పాట తాలూకు పూర్తి షరతులు ఆఫీసు పని వేళలందు ఆఫీసు వున్న రోజులలో ఏలూరు - డివిజనల్ యింజనీరు ఆఫీసు నుండి కాని లేక అసిస్టెంటు యింజనీరు ఆఫీసు నుండి కాని పొందవచ్చును. పాట కాలమందు కావలసిన ధరావతు సొమ్ము, మోతుబరి సర్టిఫికెట్టు ఎంత సొమ్ముకు యివ్వవలసినదీ, ప్రభుత్వమువారి పాట సొమ్మును యీ దిగువ షెడ్యూలులో ఆ యా రేవుల కెదురుగా గుర్తించబడినది.

షెడ్యూలు

వరుస సంఖ్య	రేవు పేరు		ఎంత సొమ్ముకు మోతుబరి సర్టిఫికెట్టు యివ్వవలసియున్నది	వేలం తేదీ	కట్టవలసిన ధరావతు సొమ్ము	ప్రభుత్వం వారి పాట ప్రారంభపు సొమ్ము	వేలం వేయు స్థలము	వేలం వేయు ఆఫీసరు
1.	మాధవాయపాలెం — ఫెర్రీ		రు. 1,00,000	25-1-62	రు. 6,500	రు.65,000	నరసపూరు రహదారి బంగళా	హైవేస్ అసిస్టెంటు ఇంజనీర్ భీమవరము
2.	బొడ్డిపట్ల — ఫెర్రీ		రు. 15,000	27-1-62	రు. 685	రు. 6 850	పాలకొల్లులోని స్టోరుషెడ్డు	హైవేస్ అసిస్టెంటు ఇంజనీర్ భీమవరము
3.	కోడేరు — ఫెర్రీ		రు. 35,000	29-1 62	రు. 2,310	రు.23,100	కోడేరులోని పి. రబ్బు. డి. విశ్రాంతిభవనం	హైవేస్ స్పెషల్ అసిస్టెంటు ఇంజనీరు తాడేపల్లిగూడెం
4.	వక్కిలంక — ఫెర్రీ		రు. 5 000	24-1-62	రు. 290	రు. 2,900	వక్కిలంక రహదారి బంగళా	హైవేస్ అసిస్టెంటు ఇంజనీర్ నిడదవోలు
5.	మునుగునూరు లంక, పెదయెడ్లగాడి	ఫెర్రీ	రు. 1,000	30-1-62	రు. 24	రు. 240	ఏలూరు హైవేస్ అసిస్టెంటు ఇంజనీరు ఆఫీసులో	హైవేస్ అసిస్టెంటు ఇంజనీర్ ఏలూరు

(సం) వి వి సుబ్బరాజు,
డివిజనల్ ఇంజనీరు. హైవేస్, ఏలూరు.

"అన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీకి ఘనవిజయం తథ్యం"

అయితే, ఆంధ్రప్రదేశ్‌తోసహా ఒకటి, రెండు రాష్ట్రాలలో మాత్రం ఇప్పటి మెజారిటీ రాకపోవచ్చునని శ్రీ సంజీవరెడ్డి భావం

అభ్యర్థుల తుది జాబితాలు ఢిల్లీ నుంచే విడుదల కాగలవట

శ్రీకృష్ణపురి, జనవరి 3—

దేశంలోని అన్ని రాష్ట్రాలలోను విశేషమైన మెజారిటీతో కాంగ్రెస్ తిరిగి అధికారానికి రాగలదన్న విషయంలో తనకెట్టి సందేహం లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ ఉద్ఘాటించారు.

అయితే, ఆంధ్రప్రదేశ్ వంటి ఒకటి రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్‌కు ఇప్పుడున్నంత పెద్ద మెజారిటీ రాకపోవచ్చునని ఆయన అన్నారు.

ప్రతిపక్షంలో ప్రతి ఒక్కటి లోకవభలో తానే ప్రధానమైన ప్రతిపక్షంగా వుండడానికి తగినన్ని స్థానాలు సంపాదించుకొనవలెనని యత్నిస్తున్నవని శ్రీ సంజీవరెడ్డి చెబుతూ ప్రతిపక్షంగా వుండేందుకు కనీసం 50 స్థానాలనైనా సంపాదించుకొన గల మన్న విశ్వాసం వీటికి లేదన్నారు.

కేరళలో ముస్లిం లీగ్‌తో కాంగ్రెసు తెగతెంపులు చేసుకున్న విషయాన్ని గురించి శ్రీ సంజీవరెడ్డి ప్రస్తావిస్తూ మత సంస్థలు వేటికీ కాంగ్రెసు ప్రోత్సాహం ఇవ్వదన్నారు.

అధ్యక్షపదవీ విరమణ ప్రసక్తి

తాను కాంగ్రెస్ అధ్యక్ష పదవిని విడిచిపెట్టి, ఆంధ్రప్రదేశ్ నాయకత్వాన్ని స్వీకరించే విషయాన్ని గురించి మాట్లాడే సమయం ఇంకా రాలేదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

పత్రికా ప్రతినిధుల ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడుగా దేశమంతటా వచ్చేఎన్నికలలో ఈ పార్టీకి విజయం లభించేయత్నానికి కృషిచేయడం తన బాధ్యత అని, రెండుమూడు నెలల తర్వాత ఏమి జరగుతుందన్న విషయమై ఇప్పుడు ఆందోళనపడనవసరం లేదని చెప్పారు

కాంగ్రెస్ అభ్యర్థుల తుది జాబితాలు

ఢిల్లీనుంచే విడుదలకాగలవని సంజీవరెడ్డి వెల్లడి

శ్రీకృష్ణపురి, జనవరి 3—కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం సమావేశ మేదీ పాట్నా మహాసభ సమయంలో జరుగబోదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ విలేకరులకు తెలియచేశారు.

అభ్యర్థుల నిర్ణయ కార్యక్రమం చాలవరకు పూర్తి అయినదని, కొన్ని రాష్ట్రాలలో అభ్యర్థుల నిర్ణయం ఇంకా పూర్తి కాలేదని పాటపై ఢిల్లీనుంచి త్వరలోనే తుది జాబితాలు వెలువడగలవని ఆయన తెలియచేశారు.

మిగిలినస్థానాల విషయంలో అభ్యర్థులను నిర్ణయించడానికి తనకు అధికారమున్నప్పటికి, తాను తన అధికారాన్ని వినియోగించదలోవని, కేంద్ర ఎన్నికల సంఘం సభ్యులను కొందరిని ఈ విషయమై పరిశీలించి అభ్యర్థులను నిర్ణయించ వలసిందిగా తాను కోరగలనని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు

అభ్యర్థుల ఎన్నిక విషయంలో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం చాలా జాగ్రత్తగా వ్యవహరించినదని, ఏవైనా కొన్ని పొరపాట్లు ఉన్నప్పటికి కేంద్రసంఘం నిర్ణయాలను శిరసావహించి, దానికి అనుగుణంగా పని చేయడం కాంగ్రెస్‌వారి విధి అని ఆయన చెప్పారు.

పాట్నాలో కాంగ్రెసు అధ్యక్షుని ఊరేగింపు

మరికొన్ని వివరాలు

పాట్నా, జనవరి 3—

పాట్నా జంక్షన్ రైల్వేస్టేషన్‌కు వచ్చే మార్గాలన్నీ జనంతో క్రిక్కిరిసిపోయాయి

కాంగ్రెస్ అధ్యక్షుడు రానున్న ప్రత్యేక రైలు ఇంకా ఇక్కడకు చేరకమునుపే స్టేషన్ రోడ్‌మీద రాకపోకలన్నీ నిలిచిపోయాయి.

ముఖ్యంగా స్టేషన్‌నుంచి తూర్పుకు వెళ్లే మార్గం, ఉత్తరానవున్న ఫ్రేజర్‌రోడ్‌లు జనసందోహంతో నిండిపోయాయి.

ఆ రోడ్లలో వార్తాపత్రికలు, వార్తాసంస్థల కార్యాలయాలు ఎక్కువగా వున్నాయి.

ప్రజల గుంపు ఎంత ఎక్కువగా ప్రోగయిందంటే, దానివల్ల ఊరేగింపుకు ముందు నడవవలసినబ్యాండుపార్టీ, కాంగ్రెస్ సేవాదళ్ వలంటీర్లు కూడా తమ మార్గాన్ని తప్పిపోయారు.

ఆ విధంగా వారు తప్పుదారిని ఒక ఫర్లాంగు దూరం వెళ్ళినతర్వాత, మళ్ళీ వెనక్కువచ్చి ఊరేగింపులో కలవవలసి వచ్చింది.

ఇండ్ల పైకప్పులు, బాల్కనీలు, ఐప్పుల పైభాగాలు, కాంగ్రెస్ అధ్యక్షుని చూడాలనుకునే ప్రజలతో నిండిపోయాయి.

శ్రీ సంజీవరెడ్డి అందంగా అలంకరించిన కారులో కూర్చుని ముకుళిత హస్తాలతో ప్రజల అభినందనలను స్వీకరించారు.

మార్గం పొడవునా "సంజీవరెడ్డి జిందాబాద్" అను నినాదాలు దిక్కులు పిక్కటిల్లేటట్టు మారుమ్రోగాయి.

మైలుపొడవునవున్న ఈ వూరేగింపుకు అగ్రభాగంలో ఒంటెపైన ఎక్కిన ఒక డ్రమ్మర్, అతని వెనుక అలంకరించబడి నలువంటి 23 ఏనుగులు నడువగా, వాటి వెనుక బ్యాండువారు, వలంటీర్లు వున్నారు.

గాయకులతో కూడిన ఎడ్లబండ్లు ఊరేగింపు చివర నడిచాయి.

శ్రీయుతులు జగ్‌జీవన్‌రామ్, కృష్ణవల్లభ సాహేలతో శ్రీ రెడ్డి కారులో ఎక్కి కూర్చున్నారు.

అంతట జనం పూల మాలలతో నిండి వున్న శ్రీ రెడ్డిని సరిగా చూడడానికి ముందుకు త్రోసుకువచ్చారు.

అంతట శ్రీ రెడ్డి పూల మాలలను తీసి వేసి, కారులో లేచి నిలబడ్డారు.

ప్రజలంతా ఆయనను చూసి మహదానందంతో కరతాళధ్వనులు చేశారు.

ఆ ప్రజా సందోహంనుంచి కారు ఒక అంగుళం కూడా ముందుకు వెళ్ళలేక పోయింది.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రభృతులు ప్రజలకు అనేక విజ్ఞప్తులు చేసిన తర్వాత కూడా మార్గం లభించడం కష్టసాధ్యమైంది

ఊరేగింపు చేరవలసిన స్థానం అయిన మార్టిర్స్ మెమోరియల్ చేరడానికి నాలుగు గంటలు పట్టింది.

ప్రజల ఉత్సాహానికి కాలంతో ముగ్ధుణ్యాయని శ్రీ జగజీవన్‌రామ్ విలేకరులతో అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షునికి స్వాగత మివ్వడంలో బీహార్ ప్రజలు, పాట్నా పౌరులు కనబరచిన మహదానందోత్సాహాలకు ఆయన ప్రజలకు కృతజ్ఞత తెలియచేశారు

పాట్నా చరిత్రలో ఈ ఊరేగింపు మహోదాత్తమైనదని ఆయన అన్నారు.

విజయవాడ-గోవా రైలు సర్వీసు

పరిశీలనలో ఉన్నట్టు శ్రీ పి. కె. ఎం మీనన్ వివరణ

మద్రాసు జనవరి 3— వచ్చే ఏప్రిల్ నుంచి విజయవాడ - గోవాల మధ్య మీటర్ గేజ్ ఫాస్ట్ ప్యాసెంజర్ రైలును ప్రవేశపెట్టే విషయాన్ని పరిశీలించగలమని దక్షిణ రైల్వే మండల పైపు-పేబుల్ సంఘాధ్యక్షుడు శ్రీ పి. కె. ఎమ్. మీనన్ నే డిక్కడ జరిగిన సంఘం సమావేశంలో వెల్లడించారు.

ఏప్రిల్‌నుంచి విజయవాడ, బందరు సెక్షన్‌ను బ్రాడ్‌గేజ్‌గా మార్చబోతుండడం వల్ల, ఆ సెక్షన్‌లోని రైళ్ళ రాకపోకల వ్యవస్థ విషయంలో అదనపు మార్పులు చేయబడగలవని శ్రీ మీనన్ తెలియచేశారు

మేజర్ అజిత్‌సింగ్ అన్వేషణ

తన శాయశక్తులా కృషి చేయగలనని షోబే హామీ

లియోపాల్డ్‌విల్, జనవరి 3—నెలరోజుల నాడు మాయమయిన గూర్ఖా సైనిక దళాధికారి మేజర్ అజిత్‌సింగ్‌ను వెదికి పట్టుకోడానికి తన శాయశక్తులా కృషిచేస్తానని కటాంగా ప్రెసిడెంట్ షోబే బ్రిగేడియర్ కె ఎ ఎస్. రాజాకు నిన్న ఇక్కడ హామీ ఇచ్చారు.

సమితి అధికారి శ్రీ డిమాంచే, కటాంగా హోంమంత్రుల సాన్నిధ్యంలో షోబే ఈ హామీ ఇచ్చారు.

మేజర్ అజిత్‌సింగ్ గత నవంబర్ 29 వ తేదీన మాయమైన సంగతి పాఠకులకు విదితమే. ఆయన జాడ ఇంతవరకూ తెలియరాలేదు.

న్యూయార్క్, డిసెంబర్ 29—

ఓపెనింగ్	34.07
క్లోజింగ్	34 08

ఒరిస్సా రాష్ట్రం పురోభివృద్ధి

ప్రధాని నెహ్రూ ఆశాభావం

కటక్, జనవరి 4—దేశంలోని మిగిలిన ప్రాంతాలవలె ఒరిస్సా రాష్ట్రం కూడా అతి కాలంలోనే సర్వతోముఖాభివృద్ధి కాంచగలదని తాను భావిస్తున్నానని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నిన్న ఇక్కడ బలిజత్రా గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఉద్ఘాటించారు.

శ్రీ పట్నాయక్ నాయకత్వం క్రింద కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో రాష్ట్రంలో కొత్త వాతావరణం ఏర్పడిందని, గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాన్ని త్వరితంగా అభివృద్ధిపరచడానికి ఈ వాతావరణం అనుకూలమైనదిగా వున్నదని ఆయన పేర్కొన్నారు.

పంచాయతీ సమితుల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమలను నెలకొల్పాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఇది మనదేశం చిరకాలంగా కలగంటున్న లక్ష్యమని అన్నారు.

రాష్ట్రంలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీకి విజయం చేకూర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌పార్టీని విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకొన్న పార్టీలను ఆయన విమర్శించారు.

స్వతంత్రపార్టీతో గణతంత్ర పరిషత్ విలీనం కావడం ఒక "కొత్త తమాషా" అని శ్రీ నెహ్రూ వర్ణించారు.

అమెరికా సైనికబలం పెంపుదల

ప్రెసిడెంట్ కెనెడీ ఉత్తరువు

పామ్‌బీచ్, జనవరి 3 —అమెరికా సైనిక బలాన్ని 16 శాతం శాతానికు పెంచుతూ రెండు కొత్త సైనిక శాఖలను తక్షణమే ఏర్పాటు చేయవలసిందిగా ప్రెసిడెంట్ కెనెడీ నేడు ఉత్తరువు చేశారు.

రంగూన్‌లోని గ్రామంపై దాడి

రంగూన్, జనవరి 3—ఈనెల ఒకటవ తేదీరాత్రి మేలిమిన్‌రోడ్ మీదనున్న ఒక గ్రామంపైకి కారెన్ తిరుగుబాటుదారులు దాడిచేసిన ఫలితంగా అయిదుగురు పిల్లలతో సహా ఏడుగురు గ్రామస్థులు గాయపడ్డారు. తిరుగుబాటుదారులు 40 వేల రూపాయల విలువగల ఆస్తిని దోచుకుపోయారు.

ఎన్నికలలో స్త్రీలకు ఇతోధిక ప్రాధాన్యం

కాంగ్రెసు కార్యదర్శుల నివేదిక సూచన

శ్రీకృష్ణపురి, జనవరి 4— వచ్చే ఎన్నికలలో పోటీచేసేనిమిత్తం తగినంతమంది స్త్రీ అభ్యర్థులను నిర్ణయించడానికి కాంగ్రెసు వాదులు వ్యతిరేకించడాన్ని కాంగ్రెసు కార్యదర్శిత్రయ నివేదిక విమర్శించింది.

ఎన్నికలలో గెలవు ఓటములను పరిగణించక, స్త్రీలు అభివృద్ధిచెందడానికి తగిన అవకాశాలను కల్పించాలని, ప్రభుత్వ వ్యవహారాలలో స్త్రీలకు ఇతోధిక ప్రాధాన్యమివ్వాలనేది కాంగ్రెసు మూల సిద్ధాంతాలలో ఒకటని ఈ నివేదిక పేర్కొన్నది.

త్యాగశీలం, క్రమశిక్షణ

చెన్నపురిలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఉద్బోధ

మద్రాసు, జనవరి 4—మానవునిలోని "అహం" అనే భావాన్ని చంపుకొననిదే అతనిలో "ఆత్మ" పురుడుబోసుకోలేదని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న ఇక్కడ దొడ్డ సందర్భంతో ప్రవచిస్తూ చెప్పారు.

డాక్టర్ రాధాకృష్ణన్ ఇక్కడ శ్రీకవ్యకొ పరమేశ్వరి ఆలయంలో ప్రవచిస్తూ మానవుడు ఆధ్యాత్మిక చైతన్యం పొందవలెనంటే త్యాగశీలం, క్రమశిక్షణ గుణాలు అత్యవసరమని, కేవలం మత విషయాలను మాట్లాడడం వలనగాని, దేవాలయాలను సందర్శించడం వలనగాని ఆధ్యాత్మిక చైతన్యం పొందలేమని అన్నారు.

మత మనేది అనాదిగా ప్రపంచంలో ఉంటున్నప్పటికి అశాజనకమైన మార్పులు కలుగకపోవడానికి కారణం మతాన్ని నిర్లక్ష్యం చేయడమేనని శ్రీ రాధాకృష్ణన్ అన్నారు.

శాస్త్ర సాంకేతిక విజ్ఞానాలు పెంపొందుతున్న నేటి వాతావరణంలో మతాన్ని చాలా సులభంగా ఉంచి మంచి తప్పించగలమని కొందరు భావించవచ్చును. కాని నేడు మానవుడనుభవించే బాధలన్నింటికి మూలకారణం అతనిలో ఆధ్యాత్మిక చింతన లోపించడమేనని శ్రీ రాధాకృష్ణన్ అభిప్రాయపడ్డారు.

భగవంతుని, మానవుణ్ణి ప్రేమించడం మతాన్ని అనుసరించితే కలిగే అనుభవమని, మనం మానవసేవ చేసినప్పుడే మాధవసేవకుంగా నిలువబడగలమని ఆయన వాక్రుచ్చారు.

శాస్త్రీయ విజ్ఞానం ఆవశ్యకత

ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌కు ప్రారంభోత్సవం చేస్తూ నెహ్రూ వివరణ

కటక్, జనవరి 3—ఇండియా ప్రధాన సమస్యల పరిష్కారం శాస్త్రంలో విజ్ఞానం ద్వారానే సాధ్యం కనుక, దేశమంతటా శాస్త్రీయ పరిజ్ఞానాన్ని, ప్రభావాన్ని వ్యాపింపచేయవలసిందిగా ప్రధాని నెహ్రూ నేడు శాస్త్రవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ 49 వ సమావేశానికి ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తూ, నేడు ప్రపంచానికి శాస్త్రం ఎంతో ముఖ్యమైనదని, ఇండియా విషయంలో అది మరింత అత్యవసరమని ఆయన అన్నారు.

శాస్త్రాభివృద్ధితోపాటు మానవ సమస్యలు కూడా కొన్ని క్షీణస్థితిని దిగజారాయని, అది మానవకోటిపై శాస్త్రం ప్రయోగించిన శక్తి అని, అంటూ, మానవ ప్రగతి సాధనకు శాస్త్ర శక్తిని వినియోగించగలిగిన విజ్ఞానాన్ని మానవుడు ఇంకా సాధించలేదని ఆయన అన్నారు.

పురాతన కాలంలో శాస్త్రీయ శక్తిని దుర్వినియోగం చేయడంవల్ల స్వల్పమైన ప్రాంతాలలో మాత్రమే హాని కలిగిందని, కాని ప్రస్తుతం ఆ విధంగా చేస్తే ప్రపంచమే సర్వ నాశనమైన సర్వ మానవజాతి భస్మమై పోగల ప్రమాదం వున్నదని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

విజయవాడ, జనవరి 4—ఆకాశవాణి, విజయవాడ కేంద్రంవారు హైదరాబాద్‌లో గత డిసెంబర్ నెలలో జరిగిన జాతీయ, అంతర్ సంస్థల బ్రిడ్జి పోటీలలో రన్నర్స్‌గా వచ్చిన డాక్టర్ సి సాంబశివరావు, శ్రీ వి. రాధాకృష్ణమూర్తిగార్లతో ఇంటర్వ్యూను ఈ నెల ఐదవ తేదీ రాత్రి 9-15 గంటలకు ప్రసారం చేస్తారు. శ్రీ యల్లెపెద్ది సుబ్రహ్మణ్యం ఈ ఇంటర్వ్యూ జరుపుతారు.

గోవా సమస్య ఇంకా ముగియలేదట

పోర్చుగీస్ అసెంబ్లీలో సాలజార్ ప్రకటన

లిస్బన్, జనవరి 3—

ఐక్యరాజ్యసమితిని పోర్చుగల్ నిషేధించ గలదని పోర్చుగీస్ ప్రధాని డాక్టర్ సాలజార్ నేడు బెదరించారు.

ఇండియా, గోవాను స్వాధీన పరచుకోడాన్ని కూడా పోర్చుగల్ నిరాకరిస్తున్నదని ఆయన నేషనల్ అసెంబ్లీలో ప్రకటించారు.

గోవా విముక్తికి ఇండియా చర్యను తీసుకున్న తర్వాత ప్రప్రథమంగా నేషనల్ అసెంబ్లీలో డాక్టర్ సాలజార్ ప్రసంగిస్తూ ఇండియాలోని పోర్చుగీసు ప్రాంతాలపై ఇండియా సార్వభౌమత్వాన్ని గుర్తించడానికి ఏ సందేహమూ లేదని అన్నారు.

గోవా సమస్యపై అంతర్జాతీయంగా ఏమి జరుగుతుందో పోర్చుగల్ వేచి చూస్తుందని ఆయన చెప్పారు. గోవాతో సంబంధాల కోసం కొన్ని విమానాశ్రయాలను వినియోగించుకోడానికి అనుమతి నివ్వమని తాము చేసిన అభ్యర్థనపై బ్రిటన్ ఒక వారం రోజులపాటు ఆలస్యంచేసి తమ కోర్కెను నిరాకరించినదని డాక్టర్ సాలజార్ ఫిర్యాదు చేశారు.

గోవాలో ఇండియా సైనికచర్యను వినియోగించకుండా నివారించడానికి బ్రిటన్, అమెరికాలు న్యూఢిల్లీలో చేసిన ప్రయత్నాలకు తన కృతజ్ఞత తెలుపుతూ ఈ సందర్భంలో ఆ ప్రయత్నాల విలువను గుర్తించక పోవడం శోచనీయమని సాలజార్ అన్నారు

ప్రపంచం నిరుత్తర పడేలా ఇండియా భారీఎత్తున సైనికచర్య తీసుకొనేటట్టు చేయడమే పోర్చుగీస్ ఇండియాలోని 3,500 పోర్చుగీసు సైనికుల ప్రధానకర్తవ్యమని, అది నెరవేరినదని సాలజార్ చెప్పారు.

గోవా సమస్య ఇంకా అంతమవలేదని చెబుతూ, అదింకా ప్రారంభదశలోనే ఉన్నదని ఆయన ఉద్ఘాటించారు.

గోవా విషయమై ఇండియాతో సంప్రదింపులు జరపడానికి మనకే కారణాలు ఆధారపడినవో అవే గోవాపై ఇండియా ఆధిపత్యాన్ని గుర్తించడానికి నిరాకరింప చేస్తున్నవని ఆయన అభిప్రాయపడ్డారు.

తమ మీద యుద్ధం ప్రకటించే స్థోమతు భారత దేశానికి ఉండవచ్చునని, కాని తాము లేదే అది ప్రపంచంలో శాంతిని నెలకొల్పలేదని ఆయన అన్నారు.

తమ సేనలను, ఓడలను ఇండియాకు అప్పగించనట్లే, గోవాపై ఇండియా ఆధిపత్యాన్ని గుర్తించడానికి తామే సందిని చెసుకోబోమని ఆయన చెప్పారు.

పంజిమ్ రేడియో కేంద్రం

కొద్దిరోజులలో తిరిగి పనిచేయవచ్చు

న్యూఢిల్లీ, జనవరి 4 — పంజిమ్‌లోని ఆయిదు కిలోవాట్ల శక్తిగల రేడియో కేంద్రం తిరిగి కొద్దిరోజులలో ప్రసారం ప్రారంభిస్తుంది. ఈ రేడియో కేంద్రం నుంచి కొంకణి, పోర్చుగీస్, మరాఠీ, ఇంగ్లీషు భాషలలో కార్యక్రమాలను ప్రసారంచేస్తారు. ఈ కేంద్రంనుంచి ప్రసారమయ్యే సంగీతంలో సగం భాగం పశ్చిమ దేశాలకు చెందినదే అయి వుంటుంది. ప్రస్తుతం బొంబాయి రేడియో కేంద్రంనుంచి కొన్ని కార్యక్రమాలను రిలే చేస్తున్నారు.

ప్రస్తుతం మద్రాసు రేడియో కేంద్రం స్టేషన్ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎన్. మూర్తి గోవా రేడియో స్టేషన్ డైరెక్టర్‌గా నియమితులైనారు. ప్రస్తుతం గోవా రేడియోకు చెందిన ఉద్యోగుల నందరిని ఆల్ ఇండియా రేడియో సర్వీసులో చేర్చుకొనడం జరుగుతుందని ఒక పత్రికా ప్రకటన తెలుపుతున్నది.

'గోవావిముక్తి పరాధీన ప్రజలకు ఆశాజ్యోతి'

కాంగ్రెసు మహాసభకు కార్యదర్శుల నివేదిక

జాతీయ సమైక్య సాధన సమస్యను నూతన దృక్పథంతో పరిశీలించాలని వివరణ

శ్రీకృష్ణపురి, జనవరి 4—

గోవా విముక్తివల్ల వలసవాదం ప్రతిచోట దుర్బలమైనదని, వలసపాలనలో మ్రగ్గుతున్న ప్రజలకు అది నూతన ఆశను రేకెత్తించినదని కాంగ్రెసు మహాసభకు కార్యదర్శులు శ్రీమతి అవామైతి, శ్రీయుతులు సాదిక్ అలీ, రాజగోపాలన్‌లు నేడు సమర్పించిన తమ వార్షిక సంయుక్త నివేదికలో స్పష్టీకరించారు.

జాతీయ సమైక్య సాధన సమస్యను నూతన దృక్పథంతో తీవ్రంగా పర్యాలోకన చేయాలని కార్యదర్శిత్రయ నివేదిక కోరింది.

జాతీయ సమైక్య సాధన సమస్య చిన్నదేమీ కాదని, అయినా కాంగ్రెసు జాతీయ సమైక్యసాధన సంఘం సత్వరమైన, ప్రయోజనాత్మకమైన ఫలితాలను సాధించినదని కార్యదర్శిత్రయం సంతృప్తిని ప్రకటించింది.

"కాంగ్రెసు సంస్థ, కాంగ్రెసు ప్రభుత్వాలు జాతీయ సమైక్య సాధన సంఘం నివేదికను సత్వరం పరిశీలించడాన్నిబట్టి కాంగ్రెసు ఈ సమస్యకు ఎట్టి ప్రాధాన్యమిస్తున్నదో స్పష్టపడుతున్నది. కాని ఈ సమస్యను పరిశీలించినకొలది ఇది తేలికగా పరిష్కరించ సాధ్యమయ్యేది కాదని తెలుస్తున్నది" అని ఈ నివేదిక పేర్కొన్నది.

అస్సాం అల్లరులను, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లలో జరిగిన మత కలహాలను ఈ నివేదిక ప్రస్తావించింది. సమ్మెట జాతీయ సమైక్య సాధన సంఘం జరిపిన కృషిని సమీక్ష చేసింది.

తర్వాత కాంగ్రెసును పునర్వ్యవస్థీకరించాలంటున్న విషయాన్ని ప్రస్తావించి, పూర్తిగా నామినేషన్ విధానానికి, పూర్తిగా ఎన్నిక విధానానికి సమన్వయ పద్ధతిగా కాంగ్రెసు కార్యవర్గంలో మూడింట ఒకవంతు సభ్యులను ఎన్నుకొనే విధానం ప్రవేశపెట్ట బడిందని ఈ నివేదిక వివరించింది.

గోవా విమోచనను ప్రస్తావించి "ఇండియాలోని వలసావశేషాలను నిర్మూలించినందుకు దేశమంతటా ప్రజలు హర్షం ప్రకటిస్తున్నారు. ప్రపంచంలో పత్రికలు చేస్తున్న వ్యాఖ్యలనుబట్టి గోవా సమస్య ఏదో ఒక చిన్న సంఘటన కాదని స్పష్టపడుతున్నది. అది వలస వాదాన్ని దుర్బలపరచింది. గోవా విమోచన అనేక కోట్ల ప్రజలలో, ముఖ్యంగా ఆఫ్రికా ప్రజలలో నూతన ఆశను రేకెత్తించింది" అని నివేదిక పేర్కొన్నది.

సుహృద్భావ వాతావరణంలో వైదొలగడానికి శాంతియుత సంభాషణలు జరపడానికి పోర్చుగల్ సైముఖ్యం ప్రదర్శించడం శోచనీయమైన విషయమని కార్యదర్శులు విమర్శించారు.

ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించడంలో అనుసరిస్తున్న విధానాన్ని సమీక్షిస్తూ, "లోకసభకుకాని, అసెంబ్లీకికాని పోటీచేసే ప్రతి అభ్యర్థిని కొన్ని నియమాలను అనుసరించి కాంగ్రెసు నిర్ణయిస్తున్నది. ముండల, జిల్లా, తదితర స్థాయిలలో కాంగ్రెసు సంఘాలు బలపరచిన వారినే సాధారణంగా అభ్యర్థులుగా నియమించాలనేది ఇందులో ఒక నియమం." అని నివేదిక పేర్కొంటుంది.

వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసు కార్యకలాపాలను కార్యదర్శుల నివేదిక సమీక్షించింది.

"ఒరిస్సాలో మధ్యంతరపు ఎన్నికలలో కాంగ్రెసు విజయం గణనీయమైన విషయం. కొంతకాలం అధికారంలో వున్న పార్టీ తిరిగి తన బలాన్ని నిలబెట్టుకొనడం కష్ట సాధ్యమైనవని. కాని ఒరిస్సాలో కాంగ్రెసు తన బలాన్ని నిలుపుకొనడమే కాక బాగా బలపడింది" అని కార్యదర్శులు నివేదనపరిచారు.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలను ప్రస్తావించి, సి. బి. గుప్తా మంత్రివర్గం ఏర్పడిన తర్వాత గవర్నర్ ప్రసంగాన్ని ఒక వర్గం బహిష్కరించడం విచారకరమైన విషయమని వారు నివేదికలో తెలిపారు.

కేరళ ముస్లిం లీగ్ విషయంలో కాంగ్రెస్ వైఖరిని వివరిస్తూ, "మతతత్వం విషయంలో కాంగ్రెసును అపార్థం చేసుకొనడానికి వీలులేకుండా- పి. ఎస్. పి. తో చేసుకొన్న ఒప్పందం ప్రకారం వారికి విడిచిపెట్టిన నియోజక వర్గాలు వినా మిగిలిన అన్ని లోకసభ స్థానాలకు కాంగ్రెసు పోటీ చేస్తుంది"ని ఈ నివేదిక ప్రకటించింది.

"ముస్లిం లీగ్‌తో ఎన్నికలపొత్తు పెట్టుకొనడం సాధ్యం కాదని కాంగ్రెసు గ్రహించింది. ముస్లిం లీగ్‌ను అవమాన పరచాలనేది కాంగ్రెసు ఉద్దేశం కాదు. మతవాద రాజకీయాలు స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్యానికి ముప్పు తెచ్చిపెడతాయని, కనుక వాటిని ప్రోత్సహించరాదని కాంగ్రెసు నిర్ణయించుకొన్నది" అని వివరించారు.

బీహార్ కాంగ్రెసు ముఠా తగాదాలు శోచనీయమైనవని ఈ నివేదిక విమర్శించింది. బీహార్ కాంగ్రెసులో అభిప్రాయ భేదాలను తొలగించడానికి సహాయ పడిన కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ రామ్‌సుభగ్ సింగ్‌కు కార్యదర్శిత్రయ నివేదికృతజ్ఞత తెలియజేసింది.

జ్ఞాని హరిచరణ్ సింగ్ హుతీరా అరెస్టు

అకాలీదళం ఉపాధ్యక్షుడు

అమృతసర్, జనవరి 4 — శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ, అకాలీదళం జూనియర్ ఉపాధ్యక్షుడు జ్ఞాని హరిచరణ్ సింగ్ హుతీరాను నిన్న ఇక్కడ జిల్లా కోర్టు ఆవరణలో పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక మేజస్ట్రేటు ముందు ఆయనను హాజరుపరచగా అయిదు వేల రూపాయల జామీనుమీద విడుదలచేస్తూ కర్నాల్‌లోని అడిషనల్ జిల్లా మేజస్ట్రేటుముందు జనవరి 16 వ తేదీన హాజరు కావాలని మేజస్ట్రేటు ఆదేశించారు.

శ్రీ హుతీరా గత సంవత్సరం జూన్ నెలలో కర్నాల్‌లో ఇచ్చిన ఉపన్యాసం సందర్భంగా ఈ అరెస్టు జరిగింది.

బర్మా ప్రధాని ఉను

ఢిల్లీమీదుగా రంగూన్ పయనం

న్యూఢిల్లీ, జనవరి 3— బర్మా ప్రధాని ఉను మొరాకో, అరబ్ రిపబ్లిక్‌లలో తన పర్యటన ముగించుకొని నేడు ఢిల్లీమీదుగా రంగూన్ వెళ్ళారు.

ఢిల్లీ విమానాశ్రయంలో బర్మా రాయబారి భారత ప్రభుత్వ ప్రోటోకాల్ అధికారి శ్రీ ఎస్. కె. బెనర్జీలు ఉనుకు కలసుకున్నారు.

ఉను ఈ నెల 11 వ తేదీనుంచి ఇండియాలో పర్యటించ నున్నారు.

మైసూరువద్ద కారు ప్రమాదం

నలుగురి దుర్మరణం

మైసూరు, జనవరి 3— పూనా సబ్ ఏరియా కమాండర్ బ్రిగేడియర్ చంద్రశేఖర్ కుటుంబ సమేతంగా కారులో మైసూరు నుంచి నేటి ఉదయం ఊటీ వెడుతుండగా దారిలో కారు ఒకచెట్టుకు ఢీకొని వెంటనే ముగ్గురుపిల్లలు (ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు) మరణించారు. గాయాలకులోనైన చంద్రశేఖర్ కూడా ఆస్పత్రిలో మరణించారు.

కారులోవున్న చంద్రశేఖర్ భార్యకు, మరొక కుమార్తెకు కూడా గాయాలు తగిలినవని, అయితే వారు ఆస్పత్రిలో కోలుకొంటున్నారని తెలుస్తున్నది.

గోవాలో చర్యపట్ల విమర్శలకు జవాబు

కాంగ్రెస్‌కు ఘనవిజయం చేకూర్చడమేనని కటక్ సభలో ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

కటక్, జనవరి 3—

గోవా విషయంలో ఇండియా ప్రభుత్వం తీసుకున్న చర్యపట్ల ప్రపంచంలో వస్తున్న విమర్శలకు ప్రజల ఏకోన్ముఖాభిప్రాయమే తగిన సమాధానమని, వారంతా సంపూర్ణంగా హర్షించడమే ప్రభుత్వ చర్యపట్ల సమర్థనకు విదర్శనమని శ్రీ నెహ్రూ పక్కాణించారు.

ప్రతిచోట కాంగ్రెస్‌కు వోటుచేసి, అధిక మెజారిటీతో తిరిగి కాంగ్రెస్‌ను గెలిపించడంద్వారా గోవాపై ప్రభుత్వ చర్యను తాము హృదయపూర్వకంగా హర్షించినట్టు ప్రపంచానికి చాటవలసిన సమయం ఆసన్నమైందని ప్రధాని ఉద్ఘాటించారు.

నేడు ఇక్కడ ఒక బహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ పైవిధంగా వివరించారు.

ఆసందర్భంలో ఆయన ప్రసంగిస్తూ, గోవాలో తీసుకున్న చర్యపట్ల ప్రతి భారతీయునికి పూర్తి ఏకాభిప్రాయం వున్నదని అన్నారు.

కొన్నిదేశాలు మన చర్యను హర్షించగా, విమర్శించినవారు కూడా మరికొందరు వున్నారని, మనను వారు దురాక్రమణదారులని కూడా అన్నారని ఆయన చెప్పారు.

మన విధానాన్ని విమర్శించే వారికి భారత ప్రజలు తగిన సమాధానం చెప్పగలరనడలో తనకెలాంటి సందేహంలేదని ఆయన వివరించారు.

రానున్న ఎన్నికలలో కాంగ్రెసుకు ఓటు చేయడం ద్వారా ఈ చర్యపట్ల ప్రజల సహకారం కలదనే విషయాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని ఆయన వక్కాణించారు.

రైలు ప్రమాదాల దర్యాప్తు సంఘం

డాక్టర్ కుంజ్రు అధ్యక్షతను ఏర్పాటు

న్యూఢిల్లీ, జ

అఖిలాంధ్ర గాయక పరిషత్తు

కార్య నిర్వాహక వర్గం

కర్నూలు, జనవరి 4— కర్నూలులో జరిగిన అఖిలాంధ్ర గాయక ద్వితీయ సమ్మేళనంలో ఈక్రిందివారిని కార్యవర్గంగా ఎన్నుకొన్నారు:

శ్రీ వింజమూరి శ్రీనివాసాచార్యులు అధ్యక్షులు; శ్రీయుతులు యస్. వి. ఆర్. తలగావు - (నెల్లూరు), నండూరు రామమెకటసత్య నారాయణ - (కొవ్వూరు), దబ్బు; విశ్వేశ్వరరావు - (కర్నూలు), ఉపాధ్యక్షులు: శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి - (కాకినాడ) కార్యదర్శి; శ్రీయుతులు బుగ్గాపాపయ్యశాస్త్రి - (రాజమండ్రి), కర్లపాలెం చంద్రమౌళి - (కర్నూలు) సహాయ కార్యదర్శులు.

జిల్లాలవారీగా సభ్యులు:

శ్రీయుతులు విభూది ప్రభాకరరావు-శ్రీకాకుళం, కట్టోజు సత్యారావు - విశాఖ, కిళాంబి రంగాచార్యులు - తూర్పు గోదావరి, బంధ్యాల జనార్దనశాస్త్రి - పశ్చిమ గోదావరి; టి ఆర్. సుబ్రహ్మణ్యం- కృష్ణా, టి. రామానుజ సూరి- గుంటూరు, బండ్లమూరి రామనాథశర్మ - నెల్లూరు, అన్నామలై నాయకర్ చిత్తూరు, పార్థసారథి - కడప; టి. వి. ఆర్ చారి-కర్నూలు; ఎ. మద్దులేటప్ప - అనంతపురం. ఎమ్. వి యస్. శర్మ- హైదరాబాదు, నారుమంచి సాంబశివరావు- నల్గొండ యద్దనపూడి సూర్యనారాయణమూర్తి- తాడేపల్లిగూడెం, చల్లా కృష్ణమూర్తిశాస్త్రి - రాజమండ్రి. దోమాడ చిట్టి అబ్బాయి - మల్లాం, మహేంద్రవాడ కామేశ్వరరావు - ఇంజరు, వీణ శేషాచార్యులు-మహబూబ్ నగర్.

ధరవరలు

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, జనవరి 4—

నవరన్	98-00
బంగారం రెడి	122-40
ఫార్వర్డ్	120-50
వెండి నూరు తులాలు	215-50
వెండి తులం	2-20

కలకత్తా బులియన్ మార్కెట్

కలకత్తా, జనవరి 4—

వెండి రెడి	209-81
వెండి ఫార్వర్డ్	209-81
నవరన్	99-00

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, జనవరి 4—

బంగారం రెడి	121-10
ఫార్వర్డ్	120-10
వెండి రెడి	212-25
ఫార్వర్డ్	213-50
నవరన్	97-50

బొంబాయి మార్కెట్

బొంబాయి, జనవరి 4—

ఆముదం	173-87
వేరుశనగ	215-00
అవిసెగింజలు	39-19
వత్తిగింజలు	105-50

విజయవాడ ధాన్యం ధరలు

విజయవాడ, జనవరి 4—

(76 కిః గ్రాం)	రు. న. పై. పాతవి
ఎన్. కె. కె. ధాన్యం ,,	31-50
అక్కుళ్ళు ధాన్యం ,,	29-25
కుసుమ ధాన్యం ,,	29-25
కిచిడి ధాన్యం ,,	37-00
వంకనన్నాలు ,,	33-00
కె. 12 ధాన్యం ,,	30-00
బంగిరాధాన్యం ,,	28-00
కొత్త అక్కుళ్ళుధాన్యం	24-62

విజయవాడ బియ్యం ధరలు

(100 కిః గ్రాం)

అక్కుళ్ళు బియ్యం ,,	61-50
కుసుమ బియ్యం ,,	61-50
కె. 12 బియ్యం ,,	62-00
పన్నాలు బియ్యం ,,	65-00
ఎన్. కె. కె. బియ్యం ,,	65-00
వచ్చిబియ్యం నూకలు ,,	42-00 45-00

వేరుశనగ ధరలు

వేరుశనగపిండి (70 కిః గ్రాం)	25-00
వేరుశనగనూనె (10 కిః గ్రాం)	18-47
వేరుశనగపప్పు (80 కిః గ్రాం)	78-00

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 4—

బంగారం పాట్లా (10 గ్రాములు)	121-50
,, మూసా	121-50
నవరన్	100-25
వెండి 1 కిః గ్రాం	206-50
10 గ్రాం	2-10

కొబ్బరికాయ ధరలు

విజయవాడ, జనవరి 4—

కొత్తని వెయ్యి	220-00
పండుని వెయ్యి	236-00

గోతాముల ధరలు

విజయవాడ, జనవరి 4—

గోతాములు 100 కి: డి. డబ్ల్యు	130-50
ఫార్వర్డ్ డిసెంబరు	120-00
నారవంచులు 100 కి:	105-50

పసుపు ధర

విజయవాడ, జనవరి 4—

పాతది పుట్టి 1 కి	240-00
కొత్తది	235-00

కాంగ్రెస్ ప్రణాళికలపై ఆచార్యరంగా విమర్శ

హాస్యాస్పదమని పల్లెపాలెం సభలో శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు ప్రసంగం

బాపట్ల, జనవరి 4—

"నిన్నటివరకు కాంగ్రెసులో వుండి, ఈ మధ్యనే బైటకువెళ్ళిన ఆచార్య రంగా ఈనాడు ప్రణాళికలను విమర్శించడం హాస్యాస్పదమని. స్వతంత్రపార్టీకి కాని, ఇతర పార్టీలకు కాని కాంగ్రెస్ మహాసంస్థను విమర్శించే అర్హత లేదని పల్లెపాలెం సభలో ప్రసంగిస్తూ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణ హెచ్చరించారు.

పల్లెపాలెంలో జరిగిన ఈ సభలో శ్రీ మంతెన వెంకట్రాజు, బాపట్ల నియోజకవర్గం అభ్యర్థిని శ్రీమతి మంతెన సత్యవతి, జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు, శ్రీ నన్నపనేని వెంకట్రావు ప్రభృతులు పాల్గొన్నారు.

ఈ సభలో శ్రీ మంతెన వెంకట్రాజుగారు మాట్లాడుతూ ప్రజలకు కాంగ్రెసు చేసిన సేవను వివరించారు. ముఖ్యంగా బాపట్ల సముద్రప్రాంతం అంతా పది సంవత్సరాలకు పూర్వం యినుక పర్రలని, ప్రజలు కడు దీనవారని, అట్టి ప్రాంత మంతా ఈ నాడు పచ్చని పంటలతో ప్రజ లందరికి తిండి పెడుతున్నదని వివరించారు.

"పెదపల్లి, అల్లూరు, పట్లపూడి, నిజాంపట్నం గ్రామాలకు ఎనిమిది లక్షలరూపాయలతో నీటి వనరులు కల్పించింది. 1956 లో తూర్పుబాపట్ల స్కీమును రెండు లక్షల రూపాయలతో ఏర్పాటుచేసినందున నాలుగు వేల ఎకరాలు సాగులోకి వచ్చినవి. యిలాగే అనేక వనరులు కల్పించడం జరిగింది 5 లక్షల ఖర్చుతో తోటవారి పాలెం పంపింగ్ స్కీం అమలు జరిగింది. యివన్నీ ప్రజల కోసంకాక ఎవరికోసం కాంగ్రెస్ చేసిందో? అని శ్రీ రాజు ప్రశ్నించారు.

మరే ప్రభుత్వం వచ్చినా ఈ ప్రాంత ప్రజలకు యింత మేలు జరిగివుండేది కాదని వివరిస్తూ అధికార వికేంద్రీకరణవలన ప్రజలకు కలిగిన వదుపాయాలను వివరించారు. ప్రతిదానికి ప్రభుత్వాన్ని విమర్శించడం మంచిదిగాదని, అన్ని పార్టీలవారు పంచాయతీరాజ్య విజయానికి సహకరించాలని వివరించారు.

తమ ప్రసంగాన్ని ముగిస్తూ 'ఎవరో కొందరు చేస్తున్న దుష్ప్రచారాలకు మోసపోక కాంగ్రెసు విజయానికి కృషిచేయాల'ని విజ్ఞప్తి చేశారు.

పంచాయతీ సమితి అధ్యక్షులు మాట్లాడుతూ 'అధికార వికేంద్రీకరణ వలన కలుగలాభాలను వివరించి ముఖ్యంగా పల్లెకాపులకు ఏ విధంగా సహాయపడుతున్నదీ వివరించారు కాంగ్రెస్ అభ్యర్థిని శ్రీమతి మంతెన సత్యవతిగారిని గెలిపించవలసిందిగా కోరారు.

బాపట్ల మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ యిమ్మడిశెట్టి రామయ్య ప్రజలకు కలిగిన సౌకర్యాలను వివరించి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని వివరించారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు ప్రసంగిస్తూ యిలా అన్నారు:

"కాంగ్రెస్ మహాసంస్థను విమర్శించే అర్హత ఈ దేశంలో ఏ పార్టీకి లేదు కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రణాళికలు జయప్రదం కావలయునని పార్లమెంటులో చెప్పే కమ్యూనిస్టులు గ్రామాలలో ఆ యా కార్యక్రమాలు అమలు పరచుటలో సహకరించడంలేదు.

"నిన్నటివరకు కాంగ్రెసులో వుండి అధికార వ్యామోహంతో బయటకు వచ్చిన స్వతంత్ర పార్టీ ఈనాడు మాత్రమే ప్రణాళికలను విమర్శిస్తూంది.

"ఆపార్టీ నాయకుడు ఆచార్య రంగా తాను కాంగ్రెసులో వున్న కాలంలో జరిగిన ప్రణాళికలను విమర్శించకుండా ఈ రోజున విమర్శించడంలోగల ఆంతర్యం తెలుసుకోవడం అవసరమని హెచ్చరించారు.

గన్నవరం నియోజకవర్గంలో పాదయాత్ర ప్రచారం

కాంగ్రెస్ నాయకులకు ప్రజల అండదండలు

గన్నవరం, జనవరి 4— గత నెల 26 ఉదయం పదిగంటలకు ముస్తాబాద గ్రామం కాంగ్రెసు ఆధ్వర్యాన 200 మంది వలంటీర్లు ఎన్నికల ప్రచారాన్ని చేస్తూ ఊరేగింపు జరిపారు. ఊరేగింపుకు ముందు గన్నవరం నియోజవర్గ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కలపాల సూర్యప్రకాశరావు, తెంపల్లి పంచాయతీ అధ్యక్షులు శ్రీ నండూరి సీతాపతి, పొట్టిపాడు పంచాయతీ అధ్యక్షులు శ్రీ గూడపాటి సుబ్బయ్యగార్లు శ్రీ బొబ్బా శీతారామయ్యగారి ఆధ్వర్యాన గ్రామ కాంగ్రెసు పెద్దలు వలంటీర్లు, ఎదురేగి స్వాగతం చెప్పారు. పిమ్మట మూడు గంటలసేపు ఊరేగింపు జరిగింది అన్ని పేటలలోను కూలి స్థలాలలోను శ్రీ కలపాల సూర్యప్రకాశరావుగారిచే జండా ప్రతిష్ఠాపనలు జరిగినవి. శ్రీ నండూరి సీతాపతి ఎన్నికల కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. ఇచ్చట జరిగిన కార్యకర్తల సమావేశానికి శ్రీ నండూరి సీతాపతిగారు అధ్యక్షత వహించారు. శ్రీ కలపాలసూర్యప్రకాశరావు, ముస్తాబాద గ్రామ చేనేత కాంగ్రెసు నాయకుడు శ్రీ దశరదరామయ్యగార్లు కాంగ్రెసును గెలిపించవలసిన ఆవశ్యకతను గురించి ఉపన్యసించారు.

సూరంపల్లి గ్రామం, మాదలవారిగూడెలలో ఎన్నికల ప్రచారం చేశారు. వేలకొలది ప్రజలు తమ నాయకులకు స్వాగతం చెప్పి కాంగ్రెసు విజయానికి తోడ్పడెదమని వాగ్దానంచేశారు. అనంతరం జరిగిన సభలో శ్రీ కలపాల సూర్యప్రకాశరావు ఉపన్యసిస్తూ గ్రామాలలో కమ్యూనిస్టులు జరుపుతున్న దౌర్జన్యములను ప్రజలు ధైర్యంతో ఎదుర్కొని వారికి సరియైన గుణపాఠం నేర్పవలసినదిగా కోరారు.

27 వ తేదీ ఉదయం కేసరపల్లిలో జరిగిన బహిరంగసభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, శ్రీ కలపాల సూర్యప్రకాశరావు, శ్రీ కాకాని వెంకటరత్నంగార్లతో పలసివచ్చి కాంగ్రెసును హరిజనులు, వెనుకబడిన తరగతులు తప్పనిసరిగా బలపర్చవలసిన అవశ్యకతను గురించి విశదీకరించారు. సోషలిస్టు సమాజాన్ని నిర్మాణం చేస్తామని కాంగ్రెసు వాగ్దానం చేసింది. ఆ వాగ్దానం నిలబెట్టుకొనుటకుగాను భూసంస్కరణలు, పేద ప్రజల అభివృద్ధికొరకు అన్నిరకాల ప్రణాళికలుచేసి అభివృద్ధి చేస్తున్నది. అందుచేతనే భాగ్యవంతులు కాంగ్రెసు వదలిపోతున్నారు కనుక క్రింది తరగతుల వారంతా కాంగ్రెసును తమదిగా భావించుకొనవలెనని కోరారు.

తరువాత పది గంటలకు గన్నవరం నియోజకవర్గ కాంగ్రెసు ఎన్నికల ఆఫీసు ముందు జరిగిన బహిరంగ సభలో కమ్యూనిస్టులు దౌర్జన్య పద్ధతులద్వారా ప్రజలను భయపెట్టి ఓట్లు సంపాదించవలెనని చూస్తున్నారని, నా హయాంలో ఇటువంటి అక్రమాలను సహించనని, ఇది గ్రహించి సక్రమ పద్ధతిలో ఓట్లను సంపాదించ వలసినదిగా హెచ్చరిక చేశారు.

ముఖ్యమంత్రి జంక్షన్ వెళ్లు సందర్భంలో ఆవుటపల్లి సెంటరులో దాని చుట్టుపట్ల గ్రామాల కాంగ్రెసు పెద్దలు స్వాగతం పలికారు.

28 వ రామవంద్రపాలెం, నున్న, కుందూరి కండ్రిక, పాతపాడు, పాయికాపురం మొదలగు గ్రామాలలో ముస్తాబాద గ్రామ కాంగ్రెసు కార్యకర్తలు, నున్న గ్రామ కాంగ్రెసు కార్యకర్తలు కలసి సుమారు 200 మంది పై గ్రామాలన్ని తిరిగి సభలు జరిపి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ బొబ్బా శీతారామయ్య, రావి రంగయ్య, దశరథరామయ్య మొదలగు పెద్దలు పాల్గొన్నారు.

29 వ తేదీ ఉదయం లంకపల్లి అగ్రహారం, ముక్కపాడు, ఓంద్రంపాడు, ఉంగుటూరు, ఎలుకపాడు, నాగవరప్పాడు, వెల్లిపాడు మొదలగు గ్రామాలలో శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, కలపాల సూర్యప్రకాశరావు, అట్లూరి ప్రకాశరావు, వెనిగళ్ళ అంజయ్య, కోగంటి నాగభూషణం, కోగంటి వెంకటనారాయణగార్లు పైగ్రామాలలో ఎన్నికల ప్రచారం గావించారు. అన్ని గ్రామాలలోను అనందోత్సాహంతో ప్రజలు స్వాగతంచెప్పి కాంగ్రెసును గెలిపించెదమని వాగ్దానం చేశారు.

మహదేవపూరు బ్లాకు పంచాయతీ సమితి

వ్యవసాయ మంత్రిచే ప్రారంభోత్సవం

కరీంనగర్, జనవరి 4—కరీంనగరు జిల్లా మహదేవపూర్ బ్లాకు పంచాయతీ సమితికి గత డిసెంబరు 28 వ తేదీన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడిన సమావేశానికి శ్రీ పి. వి. నరసింహారావు (ఎమ్ ఎల్. ఎ) అధ్యక్షత వహించారు.

శ్రీ రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ, ఒక పంచాయతీ సమితిని ఏర్పాటు చేయడమంటే స్వీయప్రభుత్వానికి హక్కు ఇవ్వడమేనని ప్రజాస్వామిక వికేంద్రీకరణ అన్నవుటికి అధికారవికేంద్రీకరణమేనని ఆయన తెలియజేశారు.

స్థానిక సంస్థలకు ఇస్తున్న అధికారాలను శుద్ధి యోగవరచ రాదని, సాంఘిక సంక్షేమానికి వినియోగించాలని మంత్రి ఉద్బోధించారు.

అంతకు ముందు సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ పి. వి. నరసింహారావు ఉపన్యసిస్తూ, మహదేవపూర్ ప్రాంతం బాగా వెనుకబడినదని కావడం చేత జిల్లా పరిషత్తు ప్రభుత్వం కూడా తగిన ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు.

"అజ్ఞానం, పేదరికాల తొలగింపు"

మానవుని ప్రథమ కర్తవ్యమని బందరులో శ్రీ బి. ఎస్. మూర్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, జనవరి 4— "మనదేశంలో దారిద్ర్యం, పేదరికం, అవిద్య, అజ్ఞానం, వైరుధ్యం తాండవిస్తున్నాయి. వాటిని నిర్మూలించడం ప్రతి మానవుని ప్రథమ కర్తవ్యం. కర్తవ్యలొట్టు క్రింద పడకుండా సాగించిన శాంతియుత ప్రచేష్టల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్యాన్ని, తెచ్చిన పూజ్య బాపూజీ పవిత్ర హృదయాన్ని మనం మరువరాదు. అభయమనే నిర్భయమే మన శరణం" అని కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. యస్ మూర్తి బందరులో ప్రసంగిస్తూ అన్నారు.

ఆయన తన ప్రసంగంలో ఇంకా యిలా అన్నారు:

"తల్లి దండ్రులను కోల్పోయిన పవిత్ర హృదయాలను చేరదీసి వారి భావిజీవితాలను తీర్చిదిద్ది దేశానికి వారిని ప్రయోజకులుగా తయారుచేస్తున్న హరిలాల్ దొరగారి దంపతులను అభినందిస్తున్నాను."

ఈ సభకు స్థానిక సివిల్ యింజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యన్. టి. జ్ఞానప్రకాశం అధ్యక్షత వహించారు. ఈ సభను బందరు క్రిస్టియన్ శరణాలయ పాఠశాల అధ్యర్యమున శరణాలయంలో యేర్పాటు చేశారు.

మిస్టర్ హెలొనెన్ ఉపమంత్రికి స్వాగతం చెప్పారు. డాక్టరు టి. పి గురుపాదం శ్రీ బి యస్. మూర్తిగారి సేవను ప్రశంసిస్తూ పరిచయం చేశారు. నోబిల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ జి ఎ ప్రకాశరావు వన్మనవక్రమును సమర్పించారు. శరణాలయ విద్యార్థులు దైవప్రార్థనా గీతాలను పాడారు.

ఈ శరణాలయమునకు శ్రీ బి. యస్. మూర్తిచేసిన సహాయమును పలువురు ప్రశంసిస్తూ ప్రసంగాలు చేశారు, వాని తెలుగులో బైబిల్‌ను వ్రాయవలసినదిగా కోరారు.

విజయవాడలో తంతి తపాలాశాఖ ఉద్యోగులసమావేశం

విజయవాడ, జనవరి 4— ఆంధ్రప్రదేశ్ పోస్టల్ బ్యాంకు ఉద్యోగులసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సి. వి రాజు అధ్యక్షతన గత నెల 29 వ తేదీన విజయవాడ గుజరాత్ మండలిలో తంతి తపాలాశాఖ ఉద్యోగుల సంయుక్త సమావేశం జరిగింది.

అఖిల భారత ఇంజనీరింగ్ ఉద్యోగుల సంఘం (మూడవ తరగతి) ప్రాంతం కార్యదర్శి శ్రీ సి సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథి అఖిల భారత ఆర్. ఎం. ఎస్. ఉద్యోగుల సంఘం (మూడవ తరగతి) ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. పి. చటర్జీ ఆహ్వానించి పలికులకు పరిచయం చేశారు.

శ్రీ ఆర్. పి చటర్జీ 1960 సంవత్సరంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మెకు కారణాలను వివరిస్తూ, ఈ సందర్భంగా ఉద్యోగులను నర్సీసులనుంచి తొలగించడం, జీతాలు తగ్గించడం మున్నగు చర్యలను తీసికొన్నందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వం తమ కోర్కెలను పునఃపరిశీలించి కార్మిక సంక్షేమచర్యలను నెలకొల్పాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

మూడవ తరగతి ఆర్, ఎం. ఎస్ ఉద్యోగుల సంఘం ప్రాంత కార్యదర్శి శ్రీ జి. నాగభూషణం కూడా ఈ సందర్భంలో మాట్లాడారు.

గోవాలో పోర్చుగీస్ పరిపాలన విముక్తి చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఈ సమావేశంలో తీర్మానించారు. ఉద్యోగాలనుంచి తొలగించిన 212 మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులను తరిగి చేర్చుకోవాలని కూడా విజ్ఞప్తిచేస్తూ మరొక తీర్మానం చేశారు.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం వందన సమర్పణతో సభ ముగిసింది.

అంతకు ముందు ఉదయం ఆర్. ఎం. ఎస్. మూడవ తరగతి ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది. శ్రీ టి. కోదండపాణి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఆర్. పి. చటర్జీ, జి. నాగశయనం ప్రభృతులు ప్రసంగించారు.

విజయవాడ లాంబ్రెట్టా క్లబ్ విహారయాత్ర

విజయవాడ, జనవరి 4— విజయవాడ లాంబ్రెట్టా క్లబ్‌వారు గత నెల 31 వ తేదీన ఇక్కడ నుండి 45 మైళ్ళ దూరంలోవున్న వేదాద్రికి ఒక విహారయాత్ర ఏర్పాటు చేశారు. మొత్తం 75 మంది ఈ విహారయాత్రలో పాల్గొన్నారు.

వేదాద్రి దేవాలయంలో పూజల అనంతరం వాణిజ్యమండలి ప్రధాన కార్యదర్శి గౌరవ బెంచి మేజిస్ట్రేటు అయిన శ్రీ ఆంజనేయులు పంతులు అధ్యక్షతన సభ జరిగింది.

ఈ సందర్భంలో విదేశ పర్యటననుంచి తిరిగివచ్చిన క్లబ్ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎమ్ ఎ బుద్దూస్‌ను సన్మానించారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వెంకోజీ రావు క్లబ్ కార్యకలాపాలను వివరించారు. అనంతరం తేనీటివిందు జరిగింది.

విజయవాడ రిజర్వాయర్ ప్రాజెక్టు

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిచే శంకుస్థాపన

గుంటూరు, జనవరి 4— ఇక్కడకు సుమారు పందమైళ్ళ దూరంలోగల నిరగిరిపాడు సమీపంలోని పత్రాలపాడు రిజర్వాయరు ప్రాజెక్టుకు రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపనచేశారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణవ్యయం పది లక్షల రూపాయలు.

ఈ సందర్భంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ చెబుతూ, బావుల మరమ్మతులకుగాక ఆదనంగా 75 కోట్ల రూపాయలను మధ్య, చిన్నరకం ప్రాజెక్టుల కొరకు తృతీయ ప్రణాళికలో కేటాయించడం జరిగినదని చెప్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతున్నప్పటికి ఈ ప్రాంతాలు అక్కడికంటె ఎత్తయిన ప్రదేశంలో ఉండుటచేత ఆ ప్రాజెక్టువలన లాభం పొందలేమని, అందువలన ఈ వెనుకబడిన ప్రాంతాల యెడ ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరమని ఆయన చెప్పారు.

దేశం త్వరితంగా పురోగమించడానికి అధిక వ్యయంతోకూడిన పెద్ద ప్రాజెక్టుల నిర్మాణ మొక్కటే చాలదని, చిన్న, మధ్యరకం ప్రాజెక్టుల నిర్మాణంకూడా అవసరమని మంత్రి తెలియజేశారు.

పల్నాడులో నిర్మింపబడుతున్న ఈ ప్రాజెక్టు రిజర్వాయరు వలన 210 ఎకరాల అడివి భూములు మునిగిపోగలవని, పదకొండు వందల ఎకరాలు సాగులోకి రాగలవని ఆయన తెలియజేశారు.

ఈ ప్రాజెక్టువలన ప్రభుత్వానికి ఏటా ఒక లక్ష, 33 వేల 888 రూపాయల ఆదాయం రాగలదని అంచనా వేయబడింది.

సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ టి భావనారాయణ ఆ సమావేశంలో నివేదిక చదివారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ సుబ్బారావు వందన సమర్పణతో సమావేశం ముగిసింది

శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య

గుంటూరు పార్లమెంటుకు సోషలిస్టు అభ్యర్థి

విజయవాడ, జనవరి 4— గుంటూరు పార్లమెంటు స్థానానికి శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య, నల్లగొండజిల్లా దేవరకొండ (రిజర్వుడు - శాసనసభ) శ్రీరాములు, పెద్దపూర శాసనసభ నియోజకవర్గానికి శ్రీ పాశబత్తిన్నారెడ్డిగార్లు సోషలిస్టుపార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని సోషలిస్టుపార్టీ పార్లమెంటరీబోర్డు కార్యదర్శి శ్రీ వి. ముకుందారెడ్డి ప్రకటించారు.

హరిజన, హరిజన క్రైస్తవులకు శ్రీ దయాల చక్రయ్య విజ్ఞప్తి

హనుమాన్ జంక్షన్, జనవరి 4— హరిజన క్రైస్తవ నాయకుడు శ్రీ దయాల చక్రయ్య ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు,

"కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో హరిజన క్రైస్తవులకు బంజర్ల పంపకం, ఇండ్ల స్థలాలు, విద్యార్థులకు ఉచిత విద్యా సౌకర్యాలు హరిజన వాడలలో గ్రంథాలయాలు, మంచినీటి వసతులు కల్పించబడినవి. ఈ విధంగా హరిజన, హరిజన క్రైసవ, వెనుకబడిన జాతులకు ప్రత్యేక సౌకర్యాలు కలుగచేశారు

ప్రభుత్వం హరిజనుల యెడ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నందువల్ల కమ్యూనిస్టు పార్టీలోని హరిజన, హరిజన క్రైస్తవులు కాంగ్రెస్‌లో ప్రవేశిస్తున్నారు. ఇంకా కొంతమంది వారి మాటలకు మోసపోతున్నారు.

"హరిజనాభ్యుదయానికి అనేక విధాల పాటుపడుతున్న కాంగ్రెస్ సంస్థ విజయానికి హరిజన, హరిజన క్రైస్తవ, వెనుకబడిన జాతులవారందరూ కృషిచేయాలని కోరుతున్నాను.

నెల్లూరులో కాంగ్రెసు వర్కర్ల సమావేశం

నెల్లూరు, జనవరి 4 —ఈ నెల 2 వ తేదీన జిల్లాకాంగ్రెసు కార్యాలయంలో శ్రీ ఏ సి. సుబ్బారెడ్డి అధ్వర్యాన సమావేశం జరిగింది అందరు కలసి ప్రతి వార్డులో బాగా పని చేయవలయునని, టౌన్‌లో కాంగ్రెసు పార్టీని గెలిపించ వలసినదని, అందరు కలసి పనిచేస్తే కాంగ్రెసు తప్పక గెలవగలదని శ్రీ రెడ్డిగారు వివరించారు.

రాజమండ్రిలో మాలవ్యా వర్ధంతి

రాజమండ్రి, జనవరి 4—పండిత మదన మోహన మాలవ్యా శతజయంతి సందర్భంగా స్థానిక భారత సేవక సమాజ్ అధ్వర్యాన డిసెంబర్ 25 వ తేదీ సాయంకాలం జరిగిన బహిరంగసభకు అధ్యక్షత వహించిన ఆంధ్ర పదేశ్ ఉప ముఖ్యమంత్రి ప్రజకు, విద్యారంగానికి మాలవ్యా చేసిన ఎనలేని సేవకు జోహార్లర్పించారు. శ్రీ డి. వెంకట్రావు శ్రీ డి. సూర్యప్రకాశరావుగార్లు కూడా ప్రసంగించారు. సమాజ కార్యదర్శి శ్రీ పై ఎన్. నరసింహారావు వందన సమర్పణ గావించారు.

తాడేపల్లిగూడెం పురపాలకసంఘ సమావేశం

బడ్జెట్ పరిశీలన

తాడేపల్లిగూడెం, జనవరి 4— తాడేపల్లిగూడెం పురపాలకసంఘ గతనెల 30వ తేదీన సమావేశమై కమిషనర్ శ్రీ ఎస్. వి. అప్పారావు సమర్పించిన 1961-62 సవరణ బడ్జెట్, 1962-63 అంచనా బడ్జెట్‌ను పరిశీలించింది. ఉపాధ్యక్షులు శ్రీ ఇ. అప్పలస్వామి ఈ సభకు అధ్యక్షత వహించారు.

పురపాలకసంఘం రచయిత, పరిశోధకుడు శ్రీ గజపతిరాయ్‌వర్మకు 300 రూపాయలు మంజూరు చేసింది. పురపాలకసంఘం అదర్శ మహిళా సంస్థ నిర్వహిస్తున్న బాలికోన్నత పాఠశాలకు 300 రూపాయలు, తర్వలో ఇక్కడ ప్రదర్శించబడనున్న పశుప్రదర్శనకు 200 రూపాయలు, శ్రీ వై. సూర్యనారాయణమూర్తి నిర్వహిస్తున్న లలితకళా సమితికి 100 రూపాయలు మంజూరు చేయడానికి నిశ్చయించింది

1962-63 సంవత్సరంలో సైకిల్‌రిక్షాలపై రోజుకు మూడు నయాపైసలు పన్ను విధించాలని నిర్ణయించరింది. రెండు, ఎనిమిది వార్డులలో వీధి దీపాలు, తొమ్మిదవ వార్డులో మూడు బావుల నిర్మాణానికి కూడా ఆమోదించారు.

1962-63 సంవత్సరం అంచనా బడ్జెట్‌లో మూడు ప్రాథమిక పాఠశాలలను నిర్మించడానికి రు 3 500, ఆఫీసు భవనానికి స్థలానికై 35 వేల రూపాయలు, రైల్వే లెవల్ క్రాసింగ్‌వద్ద ఓవర్‌బ్రిడ్జికి కలుపుతూ రోడ్డు నిర్మాణానికై హైవేస్ శాఖకు విరాళంగా లక్ష 45 వేల రూపాయలు, పెట్టుబడి పనులకు 65 వేలు, పాయిఖానాలకు 15 వేలు, జంతుపుర వైద్యశాలల నిర్మాణానికి నాలుగు వేలు, విద్యుచ్ఛక్తికి 25 వేలు, కిరసనాయిలు దీపాలకు మూడు వేలు, తాత్కాలిక తూములు, చెలువుల మరమ్మతులు, మున్నగువాటికి లొమ్మిది వేల రూపాయలు ప్రతిపాదించారు.

విజయవాడ శ్రీ రామకృష్ణ సమితి

విజయవాడ, జనవరి 4—మాతృశ్రీ శారదాదేవి 109 వ జయంత్యుత్సవ సందర్భంలో ఈ నెల ఒకటినుంచి శ్రీ తపస్యానంద స్వామిగారు శ్రీ శారదాదేవి దివ్య జీవిత సందేశములగురించి ప్రతిరోజు సాయంత్రం 6-30 నుంచి 8-30 వరకు కృష్ణాజిల్లా రైస్ అండ్ ఆయిల్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఉపన్యాసముల నిస్తున్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 6 వ తేదీవరకు జరుగుంది.

"దేశ ఆర్థికాభివృద్ధికి కృషిచేయాలి"

బిషప్ రెవరెండ్ థామస్ ఉద్బోధ

విజయవాడ, జనవరి 4— దేశ ఆర్థిక పురోభివృద్ధికి తాము మనస్ఫూర్తిగా కృషి చేయాలని మార్థోమీ చర్చి మిషనరీ బిషప్ రెవరెండ్ థామస్ మార్ అథనేసియస్ మొన్న నిక్కడ క్రిస్టియన్‌లకు విజ్ఞప్తిచేశారు. బీదలకు ఆహార, గృహవసతి సౌకర్యాలను కల్పించడం, నిరాక్షరాస్యత నిర్మూలనకు కృషిచేయడం సేవలో భాగాలేనని, జాతీయాభివృద్ధి కార్యక్రమాలలో క్రిస్టియన్లు విరివిగా పాల్గొనాలని ఆయన ఉద్బోధించారు.

ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ప్రపంచ చర్చిల సంఘం మూడవ సమావేశంపై తన అభిప్రాయాన్ని ఆయన తెలియజేస్తూ ప్రపంచంలో చర్చిల వైవిధ్యానికి ఈ సమావేశం కృషిని వివరించారు. ప్రస్తుత అనైక్యతను పోగొట్టి ప్రపంచంలోని చర్చిల నొకటిగా రూపొందించడమే తక్షణ సమస్య అని ఆయన అన్నారు. ఢిల్లీ సమావేశం చారిత్రాత్మకమైనదని. ఈసమావేశంలో తూర్పు, పశ్చిమ చర్చిలమధ్య మ

ఇండియాలో పెద్ద యుద్ధనౌకల నిర్మాణానికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జనవరి 4— గత ఏడాదిలో మనదేశ నౌకాదళం మొదటి విమాన వాహక నౌకను, తదితర నౌకలను తగ్గియుండడంతో నౌకాదళం అత్యంత శక్తివంతమైనదిగా ఎంచబడుతున్నది.

ఈ నౌకాదళంతో కలకత్తాలోని ప్రైవేట్ నౌకా నిర్మాణ కేంద్రంలో ఇటీవల నిర్మించబడిన "ఇన్స్ అభే"ను కూడ చేర్చారు.

ఇటీవలనే కోయంబత్తూరు వద్ద "ఇన్స్ మన్సా" అనే రెండవ నౌకా విమానాశ్రయాన్ని ఏర్పాటు చేశారు.

ప్రస్తుతం, మన దేశ నౌకా నిర్మాణ కేంద్రాలలోనే ప్రభుత్వం యుద్ధ నౌకలను నిర్మించడానికి తలపెట్టినదని భావిస్తున్నారు

నౌకా దళాధికారులు బొంబాయివద్ద గల యజాగాన్ డాక్స్‌లోను, కలకత్తా వద్దగల గార్డెన్ రీచ్ వర్క్‌షాపులోను పెద్ద యుద్ధ నౌకలను నిర్మించడానికి అవసరమైన ప్రత్యేక పర్యవలన్నింటిని తీసుకొంటున్నట్లు తెలియవచ్చింది.

గత ఏడాది చివరి మాసాలలోనే బొంబాయివద్దగల నౌకా స్థావరంలో క్రూయిజర్ నౌకలను పరిశుభ్రపరచే కేంద్ర నిర్మాణం పూర్తి చేయబడింది.

నుశిక్షితులయిన సిబ్బందితో దేశం స్వయం సమృద్ధం కావడానికి, శిక్షణకు సంబంధించిన శాఖలో ప్రత్యేక పద్ధతులతో వివిధ శిక్షణ సంస్థలను ఏర్పాటు చేశారు వీటిలో నేవల్ మెరైన్ల విధ్వంసక శిక్షణకు ప్రత్యేక ప్రాముఖ్యత మిస్తున్నారని తెలియవచ్చింది.

జీవనాధారంలేని వృద్ధులకు పెన్షన్

రాష్ట్రంలో ఇప్పటికి వచ్చిన దరఖాస్తులు 800

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 4 — కిందటి నవంబర్ 1 వ తేదీనుంచి ఎట్టి జీవనాధారం లేకుండా వుండి, 70 ఏళ్ళకుమించి వయస్సు గల వ్యక్తులకు పెన్షన్ చెల్లించే పథకం రాష్ట్రంలో అమలులో వున్నది.

ఈ పథకం ప్రకారం ఇంతవరకు 800 దరఖాస్తులు వచ్చినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఈ పథకానికి ఈ సంవత్సరం బడ్జెట్టులో రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల రూపాయలను కేటాయించింది.

ఈ పథకం ప్రకారం దాదాపు పదివేలు దరఖాస్తులు రావచ్చునని ప్రభుత్వం అంచనా వేస్తున్నట్లు ఆయన చెప్పారు.

హైదరాబాద్ నగరంలో నెలకు 25 రూపాయలను, జిల్లాలలో నెలకు ఇరవై రూపాయలను పెన్షన్‌గా మంజూరు చేస్తున్నారు.

ఈ పథకం ప్రకారం దరఖాస్తుల ప్రాథమిక పరిశీలన కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహిస్తారు. ఆయన తర్వాత వాటిపై తగువిధంగా సిఫారసులు చేస్తారు.

త్రివేంద్రం, జనవరి 2— కేరళలో కర్షక సంఘం ఆందోళన సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలముందు పికెటింగ్ చేసినందుకు నేటి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 868 మంది తొలగించబడ్డారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

ఏదో ఒకరూపంలో "కలెక్టివిజం" అవసరమని శ్రీ మీనన్ వివరణ

పాట్నా, జనవరి 4— వృద్ధిపొందుతున్న ప్రజల వాంఛలను సంతృప్తిపరచడానికి ఏదో ఒక విధమైన సమష్టి కృషి అత్యంతావశ్యకమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

పాట్నా యూనివర్శిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ సంస్థ ఆధ్వర్యాన జరిగిన సభలో శ్రీ మీనన్ ప్రసంగిస్తూ "సమష్టివాదం" అన్న పదం విని భయపడిపోరాదని హెచ్చరించారు. "ఇండియాలో బృహత్తర కార్యాలన్నీ ఏదో ఒక విధమైన సమష్టికృషిద్వారా నిర్వహించగలము. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌ద్వారా క్రమబద్ధంగా వనిని నిర్వహించడమే సమష్టి కృషి" అని ఆయన వివరించారు.

"ప్రభుత్వ నిర్వహణపద్ధతి నేడు ప్రధానాంగమైనది. అందుచేత దీనిని శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేయవలసిన అవసరం వచ్చింది" అని ఆయన చెప్పారు.

ప్రభుత్వ నిర్వహణ సమర్థంగా వుండాలంటే నిర్వహణాధికారులు పార్లమెంటుకు వూచీపడివుండాలని, సమర్థంగా పనిచేయాలని శ్రీ మీనన్ విపులీకరించారు.

ప్రజాభిప్రాయాన్ని అధికారులు చక్కగా అవగాహన చేసుకొనవలసివున్నది కనుక ప్రభుత్వ నిర్వహణ పద్ధతుల అధ్యయనాన్ని ప్రోత్సహించవలసివున్నదని శ్రీ మీనన్ చెప్పారు. స్వాతంత్ర్యం లభించిన తర్వాత ప్రజల వాంఛలు అధికమైనవని, ప్రజాభిప్రాయాన్ని, ఒత్తిడిని సరిగా అర్థంచేసుకొని ఆ వాంఛలను తీర్చవలసివున్నదని ఆయన అన్నారు.

కటక్‌లో ఎన్. సి. సి. విన్యాసాలు

ప్రధాని నెహ్రూ సమక్షంలో

కటక్, జనవరి 4—నిన్న సాయంత్రం ఇక్కడ ఒరిస్సా మిలిటరీ పోలీసు పారేడ్ గ్రౌండ్స్‌లో మూడు ఎన్. సి. సి. శిబిరాల పరిసమాప్తి సందర్భంగా తుపాకీ దళం జరిపిన ప్రదర్శనను ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ తిలకించారు.

ఒరిస్సా గవర్నర్ శ్రీ ముక్తాంకర్, ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద పట్నాయక్, ఎన్. సి. సి. డైరెక్టర్ మేజర్ జనరల్ ఎ. ఎన్. పతానియాలు కూడా ప్రదర్శనను తిలకించారు.

బాలికల సీనియర్, జూనియర్ డివిజన్లు, బాలుర జూనియర్ డివిజన్‌లు సమర్పించిన సైనిక వందనాన్ని ప్రధానమంత్రి స్వీకరించారు.

ఈ సందర్భంలో మాట్లాడుతూ ఎన్. సి. సి. శిక్షణ పొందడంవల్ల యువకులు కనుక జీవితంలో క్రమశిక్షణ అలవరచుకొంటారని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

ఎన్. సి. సి. శిక్షణ పొందిన వారందరూ సైన్యంలో జేరనక్కరలేదని, ఇతర శాఖలలోవారు పనిచేయవచ్చునని ఆయన అన్నారు.

ఆ తరువాత ప్రధాని నెహ్రూ, గవర్నర్ శ్రీ ముక్తాంకర్, రాష్ట్రముఖ్యమంత్రి, తదితర అతిథులు ఎన్. సి. సి. సభ్యులతో కలసి టీ త్రాగారు.

చర్‌బాటియావద్ద ఏర్పాటైన మూడు ఎన్. సి. సి. శిక్షణ శిబిరాల పరిసమాప్తి సందర్భంగా ఈ వేడుకలు జరిగాయి.



ఆంధ్రజ్యోతి వ్యాపార సందేశాలకు ఉత్తమ సాధనం

విజయవంతమైన 7 వ వారం
విజయవాడ - శ్రీ లీలామహల్‌లో
యం. జి. యం. వారి విలియం వైలర్ నిర్మించిన
బెన్హూర్ (టెక్నికలరులో)
హెచ్చింపు రేట్లతో రోజూ 2 ఆటలు మాత్రమే
సాయంత్రం గం. 5-30, రాత్రి గం. 9-30 లకు
ప్రతి ఆదివారం ఉదయం 9-30 గం॥లకు ఆట కలదు.



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao.